ANDHRA BHOOMI Phone: Editorial — 74003
SECUNDERABAD ANDHRA PRADESH Office — 72244

Reg. H. 309

Largest Circulated Telugu Daily Published From The Capital

ఉదయం * *

ఆంధ్రభూమి

ఎడిటర్ : గోరాశాస్త్రి

111778

ఆంధ్రభూమి చందా రేట్లు

	స్థానిక ఏజంటు ద్వారా	పోస్టు ద్వారా	విదేశం ద్వారా
సంవత్సరానికి	40-00	44-00	60-00
అర్ధ సంవత్సరానికి	20-00	22-50	26-00
మూడు నెలలకు	10-00	11-50	13-25
ఒక నెలకు	3-30	3-85	4-45

వివరాలకు : సర్క్యులేషన్ మేనేజర్, "ఆంధ్రభూమి" సికింద్రాబాద్ (ఆం ప్ర.)

ఫోన్ : 41949
ప్రముఖ కంపెనీలు అయిదుదేసుల పరిపుష్టి, బుక్కర్లు, పెస్టిసైడ్స్, ఇనెక్టిసైడ్స్ మొదలగు వాటిని మీ అభిమానమైన వాళ్ళలో చౌక ధరలకు పొందండి
శ్రీ శ్రీనివాస ఏజన్సీ
3-5-48/ఎ, ఈడెన్ బాగ్‌లోక్,
కాచిగూడ, హైదరాబాద్-1
(EMBY/SSA/1)

సంపుటి 7 : సంచిక 305 * సికిందరాబాద్ 12-8-1967 శనివారం * 6 పేజీలు : 10 పైసలు

వేతనాల స్తంభనకు ప్రభుత్వం నిర్ణయిస్తే దేశవ్యాప్తంగా సమ్మె

ఉప ప్రధాని మొరార్జీకి వివిధ ఉద్యోగ సంఘాల హెచ్చరిక

మద్యనిషేధంపై పునరాలోచనకు ఆస్కారంలేదు

అన్నాదురై ప్రకటన

మద్రాసు, ఆగస్టు 11 (పిటిఐ)

మద్రాసు నగరంలోను దేశంలోను పల్లెటూళ్లలోను వార్నిష్‌ఫ్రీగా కొందరు మరణించిన సంఘటనల మధ్యనిషేధ సమస్యపై పునఃపరిశీలన జరిగే అవకాశం లేదని ముఖ్యమంత్రి శ్రీ అన్నాదురై నేడు స్పష్టంచేశారు.

లోక్‌సభలో కాంగ్రెస్ సభ్యుని వాకౌట్

న్యూఢిల్లీ ఆగస్టు 11 (పి.టి.ఐ.)

పాయింట్ ఆఫ్ ఆర్డర్ లేవదీయకానికి స్పీకర్ అనుమతి ఇవ్వకుండ నిరసనగా కాంగ్రెసు సభ్యుడు శ్రీ లింగమదు పాణిగ్రాహి నేడు లోక్‌సభ నుండి వాకౌట్ చేశారు.

[illegible] ఎ.సి.సుబ్బారెడ్డి [illegible]కానికి తిరిగిరాక

[illegible] ఆగస్టు 11 (పిటిఐ)

[illegible] జాన్సర్ ఆస్పత్రిలో [illegible] పొందింది. మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి నేడు నగరానికి తిరిగి వచ్చారు.

హోంమంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డికి స్వాగతం ఇవ్వడానికి నాంపల్లి స్టేషనుకు వచ్చిన ప్రముఖులలో పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ పోలీసు అధికారులు శ్రీ ఎ.పి. మల్లారెడ్డి మిత్రులు అభిమానులు ఉన్నారు.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మరికొంత కాలంపాటు విశ్రాంతి తీసుకోనవలసిందని వైద్యులు తనకు సలహా ఇచ్చారన్నారు. ఆయన విలేకరులతో చాల ఉల్లాసంగా మాట్లాడారు.

కరువుభత్యాన్ని నగదు రూపంలో తప్ప స్వీకరించడానికి నిరాకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (యు ఎన్ ఐ)

వేతనాల స్తంభనకు కాని అదనపు కరువుభత్యం చెల్లింపును వాయిదా వేయడానికి కాని యత్నాలు జరిగిన పక్షంలో అది దేశవ్యాప్తంగా సమ్మెకు దారి తీయగలదని కేంద్ర ప్రభుత్వోద్యోగులకు చెందిన వివిధ ట్రేడ్ యూనియన్‌ల నాయకులు ఉప ప్రధాని శ్రీ మొరార్జీదేశాయ్‌కు నేడు స్పష్టం చేసారు

ట్రేడ్ యూనియన్ నాయకులకు-ఉపప్రధాని శ్రీ మొరార్జీ దేశాయ్‌కి మధ్య నేడు 90 నిముషాల సేపు చర్చలు జరిగిన అనంతరం అఖిలభారత రక్షణ సంస్థల సిబ్బంది సమాఖ్య అధ్యక్షులు శ్రీ ఎస్ ఎం బెనర్జీ విలేకరులతో మాట్లాడుతూ, ఐ ఎన్. టి యు. సి నాయకులు మినహా, మిగిలినవారందరూ కరువుభత్యం నగదు రూపంలోనే ఉండాలని పట్టుబట్టారని, వస్తురూపంలో కాని ఇతర రకాలా కరువుభత్యం స్వీకరించడానికి నిరాకరించారని చెప్పారు.

చర్చల అనంతరం శ్రీ మొరార్జీ దేశాయ్ విలేకరులతో మాట్లాడుతూ 'నిన్న ప్రతిపక్ష నాయకులతో చర్చల అనంతరం పరిస్థితి ఏవిధంగా ఉన్నదో ఇప్పుడూ అదే విధంగా ఉన్నది"ని అన్నారు.

సమ్మె నిర్ణయంలో మార్పులేదు

సెప్టెంబర్ 11వ తేదీన ఒక రోజు సమ్మె చేయాలనే కేంద్ర ప్రభుత్వ సిబ్బంది సమాఖ్య నిర్ణయంలో ఎట్టి మార్పూలేదని శ్రీ ఎస్. మధుమూదన్ చెప్పారు.

గజేంద్రగడ్కర్ కమిషన్ సిఫారుసులను ప్రభుత్వం నూతనపాయగా అంగీకరించినదని శ్రీ దేశాయ్ చెప్పారని, ఐ ఎన్ టి యు సి. నాయకులు శ్రీ ఎ. పి. శర్మ చెప్పారు. ఈ అదనపు కరువుభత్యం వస్తురూపంలో ఇవ్వాలా లేక నగదు రూపంలో ఇవ్వాలా అనే అంశంపైనే వివాదం వచ్చినదని యీ అంశంపై కేంద్రప్రభుత్వంతో చర్చలకు తమ సంఘం సిద్ధంగానే ఉన్నదని శ్రీ శర్మ అన్నారు

ఎ ఐ టి యు. సి ఏ.కందమజుందార్ సభ, యునైటెడ్ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్, మరి కొందరు ట్రేడ్‌యూనియన్ నాయకులు శ్రీ మొరార్జీ ప్రతిపాదనకు అంగీకరించలేదని శ్రీ ఎస్ ఎం బెనర్జీ చెప్పారు కరువుభత్యం నగదు రూపంలో చెల్లించడానికి ప్రభుత్వం అంగీకరిస్తే అల్ప పరిష్కారం కుదరదని, ఇది తమ తుది నిర్ణయమనీ శ్రీ మొరార్జీ దేశాయ్‌కి ఖండితంగా చెప్పివేశామని శ్రీ బెనర్జీ చెప్పారు

అదనపుకరువుభత్యంలోనిసగం మొత్తం నగదు రూపంలో చెల్లించి, మిగిలిన సగం మొత్తానికి బాండ్లు ఇస్తామని కేంద్రం ప్రతిపాదించలేదని శ్రీ బెనర్జీ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు.

ఈ సమస్య పరిష్కారానికి అవకాశంలేదని ట్రేడ్ యూనియన్ నాయకులు అంటున్నప్పటికీ, ఈ 'ప్రతిష్టంభన' తొలగించడానికి ఏదో ఒక మార్గం కనుగొనవచ్చునని శ్రీ మొరార్జీ దేశాయ్ అంటున్నారు.

కరువుభత్యం చెల్లింపులను నిలిపివేయడానికి తన ప్రతిపాదనను అంగీకరించిన పక్షంలో మూడు నైపుణ్యతనుండి తాను ఇతర వర్గాలను గైకొనగలనని శ్రీ మొరార్జీ దేశాయ్ చర్చల పరాజయ దశలో చెప్పినట్టు తెలుస్తున్నది.

డివిడెండ్ల స్థంభనకు చర్యలు గైకొనడమే కాక, డివిడెండ్లలో కొత్తమొత్తాన్ని మిగి పరిశ్రమల అభివృద్ధికి వినియోగించేటట్టు పారిశ్రామిక పత్రాలపై ఒత్తిడి తీసుకురాగలమని. యాజ్యుటీ డిపాజిట్ పథకాన్ని మరుగుపరచి, మరి కొన్ని పన్నాలకుకూడా పన్నులు వేయగలమని, ఎక్కువ ఆదాయం వచ్చే ఉద్యోగులు చెల్లించే మొత్తాలను పెంచగలమని శ్రీ దేశాయ్ అన్నట్టు తెలుస్తున్నది.

1968 మార్చివరకు కరువుభత్యాన్ని నగదురూపంలో చెల్లించడం జరుగుతే ప్రతిపాదనను అమోదించి ట్రేడ్ యూనియన్ నాయకులు సహకరించాలని శ్రీ మొరార్జీ విజ్ఞప్తి చేసారు. నూర్నూటికి ధరలను తగ్గించడము, తేలా ప్రస్తుత స్థాయిని మించకుండా చూడలేకపోయినపక్షంలో తాను తన ప్రతిపాదనను విరమించుకోగలనని శ్రీ దేశాయ్ అన్నట్టు తెలుస్తున్నది.

శ్రీ గజేంద్రగడ్కర్ సిఫారుసులను అమోదించినట్లయితే రెండు సంవత్సరాల క్రితంవలె పేతనాల సవరణ మళ్ళీ మొదటినుండి ప్రారంభించవలసి వస్తుందని శ్రీ దేశాయ్ అన్నట్టు తెలుస్తున్నది.

హోంమంత్రి శ్రీ వై.బి. చవాన్, కార్మికమంత్రి శ్రీ జగజీవన్ రామ్, శ్రీ దేశాయ్ చర్చలలో పాల్గొన్నారు.

ఫోన్‌మీద దొరకని మంత్రులు

న్యూఢిల్లీ ఆగస్టు 11

ఏ మంత్రి ఎప్పుడు ఫోన్ చేసినా అయితే వారు తమ మందిరంలో ఉన్నారనో లేక ఫోన్ బాత్ రూమ్‌లోనో ఉన్నారని సమాధానం వస్తుందని రాజ్యసభలో ఎస్ ఎస్ పి. సభ్యుడు శ్రీ రామ్ సహాయ్ నేడు ఫిర్యాదు చేశారు

ఎక్కడ కేబినెట్ మంత్రి తప్ప అనకు మరెవ్వరూ ఫోన్ మీద దొరకడం లేదని ఆయన అన్నారు.

ఆకుణముంత్రి శ్రీ చవాన్ జోక్యం చేసుకుని తమకు శ్రీ నారాయణ్ ఫోను చేసినప్పుడు అరగంట సేపు మాట్లాడానని అందుచేత తానుబాత్ రూమ్‌లో ఉన్నానని ఆయన అనుకున్నా లేదోనని అన్నారు(నవ్వులు)

లఘు పరిశ్రమలకు ప్రభుత్వ ప్రోత్సాహం

వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్యలో మంత్రి గురుమూర్తి వెల్లడి

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11.

లఘు పరిశ్రమలలో ప్రోత్సాహం నివ్వడానికి ప్రభుత్వం ఒక పథకం సిద్ధపరచినది.

తుదినిర్ణయం గైకోగానే వివరాలను ప్రకటిస్తామని పరిశ్రమల మంత్రి శ్రీ వి. గురుమూర్తి నేడు చెప్పారు.

భారీ పరిశ్రమలు తమ శక్తిపై కాము ఆధారపడగలవని లఘు పరిశ్రమలకు ఏనరులు తక్కువ ఉంటాయి గనుక పోటీకి తట్టుకొని నిలవగలగడానికి కొంత ప్రోత్సాహమవసరమని మంత్రి అన్నారు.

నరుటుల నాణ్యత, ధరలను కాపాడటానికిగాను ఒక పథకం సిద్ధపరచడం అవసరమని ఆంధ్రప్రదేశ్ వాణిజ్య పరిశ్రమల మండలుల సమాఖ్య సమావేశంలో ఆయన తెలిపారు

ఎగుమతులను దిగుమతులను తగ్గించడానికి రిడబాటనిరాలను తీర్చడానికి తొడ్పడే పరిశ్రమలపై పారిశ్రామికులు శ్రద్ధను కేంద్రీకరించాలని ఆయన అన్నారు.

ఆరంభంలో సమాఖ్య అధ్యక్షుడు శ్రీ బిజంగారీ రాజ స్వాగతోపన్యాసం చేస్తూ అమ్మకం పన్నునిమయంలో పరిశ్రమలకు కొన్ని సౌకర్యాలు కల్పించాలని కోరారు.

సక్కల్ జారిలో మరో 10 మంది తీవ్రవాదుల అరెస్టు

సిల్చార్, ఆగస్టు 11 (యు.ఎన్.ఐ)

పోలీసులు నేడు సక్కల్ జారి జాతీయ పార్కులోని దోబరిటీ ఎస్టేట్లలో జాడి జరిపి మరో 10 మంది తీవ్రవాదులను అరెస్టు చేసారు. తీవ్రవాదుల అగ్రనాయకుడు జంగల్ సింఘాల్‌ను నిన్న అరెస్టుచేసారు. ఆయనను పోలీసు నిర్బంధంలో ఉంచారు.

టిటో, నాసర్ చర్చలు ప్రారంభం

కైరో, ఆగస్టు 11 (ఎ.పి)

అరబ్ రిపబ్లిక్ అధ్యక్షులు నాసర్, యుగస్లావియా అధ్యక్షులు టిటో నేడు పశ్చిమాసియా సమస్యకు శాంతియుత పరిష్కార మార్గాలపై చర్చలు జరిపారు.

ఇందులాల్ యాజ్నిక్‌కు అస్వస్థత

న్యూఢిల్లీ ఆగస్టు 11 (పిటిఐ)

పార్లమెంట్ సభ్యుడు శ్రీ ఇందులాల్ యాజ్నిక్ రోమ్ములో నోప్పులతో నేడు విల్లింగ్టన్ ఆస్పత్రిలో చేరారు. పార్లమెంట్ లో ఉండగానే ఆయనకు బాధ ప్రారంభమైనది. ఆక్కడినుండి ఆయనను నేరుగా అనుపత్రికి తరలించారు.

వైస్ అడ్మిరల్ చటర్జీ రష్యా నుండి రాక

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (యు.ఎన్.ఐ.)

నౌకా శాఖ ప్రధానాధికారి వైస్ అడ్మిరల్ ఎ.కె. చటర్జీ నేతృత్వంగా 14 రోజులు రష్యాలో పర్యటించి నేడు మాస్కోనుండి ఇక్కడికి తిరిగివచ్చారు.

రాష్ట్రపతి ఎన్నిక పిటిషన్ నుండి ఇద్దరి విరమణ

న్యూఢిల్లీ ఆగస్టు 11 (యు.ఎన్.ఐ)

రాష్ట్రపతిగా జాకీర్ హుసేన్ ఎన్నిక చెల్లదనీ దరఖాస్తు పెట్టుకొన్న వారి పేర్ల జాబితాల నుండి ప్రొ. బి. యంగాని, శ్రీ కృష్ణమనూర్ చటర్జీ పేర్లను కొట్టివేయాలని సుప్రీం కోర్టు నేడు ఉత్తర్వు చేసినది.

వీరు ఖర్చులు భరించడానికి తమవద్ద డబ్బులేదని, పైగా పార్లమెంటు సభ్యులు జాబితాలు చేసిన ప్రధానమైనదరఖాస్తులో వారు పేర్కొన్న అభ్యంతరాలే ఉన్నందున తమ పేర్లను దరఖాస్తులజాబితా నుండి తొలగించాలని వారు కోరారు.

కోర్టు అందుకు అనుమతిస్తూ వారి స్థానంలో మరో ఇద్దరు పైజాబ్ పేర్లను నమోదు చేయించుకోవచ్చునని ప్రకటించినది.

ధరలతో నిమిత్తం లేకుండా వేతనాల స్తంభన జరగదు

లోక్‌సభలో మంత్రి కె.సి. పంత్ వివరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (పి టి.ఐ)

ధరల పరిస్థితిని పురస్కరించి వేతనాల స్థంభనను గూర్చి మాత్రమే ప్రభుత్వం యోచించడంలేదని ఆర్థికశాఖ సహాయ మంత్రి శ్రీ కె. సి. పంత్ నేడు లోక్‌సభలో చెప్పారు

వేతనాల స్థంభన ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ వచ్చిన అనధికార తీర్మానంపై చర్చలో జోక్యం చేసుకుంటూ శ్రీ పంత్ ఈ విధంగా అన్నారు. ధరల పెరుగుదలకు పెట్కు కారణాలు ఉన్నాయని, ధరల పెరుగుదల ఉన్నంత మేరకు వేతనాలు కరువుభత్యం పెంచినంత మాత్రంచేత సమస్య పరిష్కారం కాదని శ్రీ పంత్ అన్నారు.

ధరల పెరుగుదలను అరికట్టడానికి, ధరల పెరుగుదల ఉన్నంతమేరకు పారిశ్రామిక కార్మికులకు, వేతనరేటేతనాలు వచ్చే ఉద్యోగులకు కరువుభత్యం పెంచడానికి ప్రభుత్వం చర్యలు గైకొనాలని కోరుతూ కమ్యూనిస్టు సభ్యుడు శ్రీ పి. కె. చక్రపాణి ప్రవేశపెట్టిన అనధికార తీర్మానం వీగిపోయినది.

రక్షణ వ్యయం పెరుగుదల చేయగా రెండు సంవత్సరాలపాటు వేర్పా కాన పరిస్థితులు తత్ఫలితంగా ధరల ఉత్పత్తుల తగ్గుదల, ధరల పెరుగుదలకు ప్రధాన కారణాలని శ్రీ పంత్ అన్నారు. ధరలు పెరిగినంతమేరకు పూర్తిగా వేతనాలు పెంచినప్పటికి కొంత పరిస్థితులు తొలగిపోవనీ అందువల్ల సమస్య పరిష్కారం కాదని ఆయన అన్నారు.

1962 లో చైనా దురాక్రమణ తరువాత ప్రభుత్వ వ్యయంలో కరువుభత్యం చెల్లింపులే అనేక కోట్ల రూపాయలు పెరిగినదని తత్ఫలితంగా ధరలు పెరుగుతూనే ఉన్నాయని శ్రీ పంత్ అన్నారు.

కరువుభత్యం పెంచాలంటే ప్రభుత్వానికి ఇంకా అదనపు నిధులు అవసరం. పన్నులు పెంచడం, లేక పొదుపు చర్యలు గైకొనడం-ఈ చర్యలద్వారా మాత్రమే అదనపు నిధుల సేకరణ సాధ్యమౌతుంది ఈ తరుణంలో పన్నులు పెంచడంకాని, పొదుపు, చర్యలకైకి పెంచ్ మెంట్ కాని వాంఛనీయం కాదని శ్రీ పంత్ అన్నారు.

వేతనాల స్థంభన ప్రతిపాదనను వ్యతిరేకిస్తూ శ్రీయుతులు మేల్కోట్, ఎస్. ఎం. జోషి ప్రభృతులు ప్రసంగించారు.

కేరళలో ప్రధాని, ముఖ్యమంత్రి, ఆహార మంత్రి బొమ్మలదహనం

త్రివేంద్రం, ఆగస్టు 11 (పిటిఐ)

కేరళ సచివాలయంముందు కేరళ విద్యార్థి ప్రదర్శకులు ప్రధాని ఇందిరాగాంధీ రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ సిఅచ్యుతమేనన్ ఆహారశాఖ మంత్రి శ్రీమతి గౌరీ థామస పొమ్మలదహనంచేశారు. ఆహార సరఫరాలో లోపాలవల్ల నిరసనగా వారీ ఆందోళన సాగిస్తున్నారు.

నేడు 12-8-1967 శనివారం

ప్రాచ్యఖండంలో ప్రఖ్యాతి చెందిన సర్కస్ ప్రదర్శన ప్రారంభమగుచున్న యీ రోజు జంటనగర పోలీసు మరపురాని రోజు

"జెమినీసర్కస్"

ప్రదేశం: ఎగ్జిబిషన్ గ్రౌండ్స్, హైదరాబాద్



ఈ రోజు ఒకే ఒక ప్రదర్శనం రాత్రి 7-30కు

నెట్ ప్రారంభపు ప్రదర్శనానికి అందరికీ టికెట్లు లభిస్తాయి

చెట్టు: డ్రెస్ సర్కిల్: రు 5-00 మొదటి తరగతి: రు. 3-00.
రెండవ తరగతి: రు 2-00 గ్యాలరీ: రు. 1-00.

అన్ని తరగతుల్లో 5నుండి 10 సంవత్సరాల పిల్లలకు సగంటికెట్లు

రోజూ 3 ఆటలు : సాయంత్రం : 4-00, రాత్రి : 7గంటలు

శని, ఆది, సెలవురోజుల్లో మధ్యాహ్నం 1-00గంటకు మ్యాట్నీ

సర్కస్‌కు సికింద్రాబాద్ సరోజినీదేవిరోడ్ లోని అంతిమజాతర పోలీసుల పక్క ఉదయం 9-00గంటలకు, రాత్రి 8-00గంటలకు రు. 5-00, 3-00 తరగతులకు మాత్రమే అంచ్చిమిటిగా గలదు.

ప్రారంభపు ప్రదర్శనంచూసినమీదట ఒక నిమిషంలోనే పోగొట్టుకొన్నట్లే

జెమినీ సర్కస్ సికింద్రాబాదులో లేదు.

(అక్ -6289)

మంత్రి ఎ.సి.సుబ్బారెడ్డి [illegible]

[illegible] ఆగస్టు 11 (పిటిఐ)

[illegible] జాన్సర్ ఆస్పత్రిలో [illegible] పొందింది. మంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి నేడు నగరానికి తిరిగి వచ్చారు

హోంమంత్రి శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డికి స్వాగతం ఇవ్వడానికి నాంపల్లి స్టేషనుకు వచ్చిన ప్రముఖులలో పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ పోలీసు అధికారులు శ్రీ ఎ.పి. మల్లారెడ్డి మిత్రులు అభిమానులు ఉన్నారు.

శ్రీ ఎ.సి. సుబ్బారెడ్డి విలేకరులతో మాట్లాడుతూ మరికొంత కాలంపాటు విశ్రాంతి తీసుకోనవలసిందని వైద్యులు తనకు సలహా ఇచ్చారన్నారు. ఆయన విలేకరులతో చాల ఉల్లాసంగా మాట్లాడారు.

పత్రికా సిబ్బంది వేజ్ బోర్డుల సిఫారుసులపై సత్వర నిర్ణయం

రాజ్యసభలో కార్మిక మంత్రి హాథీ ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (పి.టి ఐ)

జర్నలిస్టు, జర్నలిస్టేతర పత్రికా సిబ్బంది వేజ్ బోర్డుల సిఫారుసులకు సంబంధించి రాజ్యసభలో నేడు అనేక సభ్యులు ప్రశ్నల వర్షం కురిపించారు.

వేజ్ బోర్డుల సిఫారుసులపై ప్రభుత్వం పరిశీలన జరుపుతున్నదనీ, వీలైనంత త్వరలో నిర్ణయం గైకొనడానికి ప్రభుత్వం ప్రయత్నిస్తున్నదనీ కార్మిక మంత్రి శ్రీ జె సుబ్బయ్య పార్లమెంటు సభ్యుల ప్రశ్నలకు సమాధానంగా చెప్పారు.

ఈ వేజ్ బోర్డులను ప్రభుత్వం నాలుగేళ్ళక్రితం నియమించినదనీ, పత్రికా సిబ్బంది పరిస్థితి దుర్భరంగా ఉందనీ, వారి పరిస్థితిని దృష్టిలో పెట్టుకొని ఈ మాసంలోగా ప్రభుత్వం నిర్ణయం గైకొనగలదా అని శ్రీ [illegible] ప్రశ్నించారు.

జర్నలిస్టుల వేజ్ బోర్డు 1963లో జర్నలిస్టేతర పత్రికా సిబ్బంది వేజ్ బోర్డు 1964లో నియమించి ఉన్నారనీ, సిఫారుసులు రూపొందించడంలో చాల విలంబనం జరిగిన మాటా వాస్తవమేనని, నిర్ణయం సాధ్యమైనంత త్వరగా తీసుకొనడానికి ప్రయత్నిస్తున్నామని శ్రీ హాథీ అన్నారు.

జర్నలిస్టుల వేజ్ బోర్డు అవార్డును 1966 జనవరి నుండి అమలుపరచవలసిందిగా సభ్యులు చేసిన సూచనకు సమాధానంగా సభ్యులు ప్రశ్నలలో పేర్కొనినట్టు జర్నలిస్టులకు ప్రత్యేకించి [illegible] వేజ్ బోర్డు అవార్డు 1967 జనవరి నుండి అమలుచేయగలమని చెప్పారు. ఈ రెండు వేజ్ బోర్డుల సిఫారుసులు 1966 జనవరి నుండే అమలుపరచట్టు చూస్తారా అని శ్రీ పత్తేదారు ప్రశ్నించారు.

అవార్డుల పరిణామాలను సమగ్రంగా పరిశీలించవలసి ఉన్నదని శ్రీ హాథీ అన్నారు.

శ్రీ బాంగా సిహోరి చూసి ప్రశ్నకు సమాధానమిస్తూ ఏ.టి.ఐ. పని కరణ విషయంలో జర్నలిస్టేతర పత్రికా సిబ్బంది సిఫారుసుల గురించి ప్రభుత్వానికి ఫిర్యాదులు వచ్చాయనీ ప్రభుత్వం వాటిని పరిశీలించగలదని శ్రీ హాథీ చెప్పారు.

సిఫారుసులు కర్తవ్యంగా ఉన్నప్పటికి నిర్ణయం గైకొనడం సూచనమాత్రమేనని ఇప్పుడున్న ఇబ్బందులు ఈ వేజ్ బోర్డుల సిఫారుసులు ఏకగ్రీవంగా లేక పోవడం

(మిగతా 6వ పేజీలో)

పాఠక మహాశయా !
మీ అభిమాన
"ఆంధ్రభూమి"
తెలుగు దిన పత్రిక స్వాతంత్ర్య దిన ప్రత్యేక సంచికను రిజర్వు చేసుకొన్నారా ?
లేని యెడల
తక్షణం చేయండి.
సర్క్యులేషన్ మేనేజరు.

నేటినుండి మాజీ సంస్థానాధీశుల సభ

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (యు. ఎన్. ఐ)

భరణాలను ప్రత్యేక హక్కులను రద్దు చేయాలన్న ప్రభుత్వప్రతిపాదనపై చర్చ జరిపడానికి రేపటినుండి రెండు రోజుల పాటు ఇక్కడ జరుగనున్న సమావేశంలో పాల్గొనే నిమిత్తం 20 మంది మాజీ సంస్థానాధీశులు నేడిక్కడికి చేరుకున్నారు.

ఈ సమావేశంలో ముప్పై నలుగురు 60 మంది వరకు సంస్థానాధీశులు పాల్గొనవచ్చునని భావిస్తున్నారు.

శ్రీ గిరి కలకత్తారాక

కలకత్తా, ఆగస్టు 11 (యుఎన్ఐ)

బెంగాల్ లో చాలుగు రోజులపాటు పర్యటించడానికి ఉపరాష్ట్రపతి శ్రీ వి. వి. గిరి నేడు ఇక్కడికి వచ్చారు.

పలువురు ఉన్నత పోలీసు అధికారులపై విచారణ

ఒక సూపరింటెండెంట్, ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టర్ సస్పెన్షన్

(ఆంధ్రభూమి ప్రతినిధి)

హైదరాబాద్, ఆగస్టు 11

పెద్ద మొత్తం కిన్నియర్ పోలీసు అధికారులపై వచ్చిన ఆరోపణలపై దర్యాప్తు జరుపవలసిందని రాష్ట్రప్రభుత్వం ఆదేశించింది. ఒక పోలీసు సూపరింటెండెంటును, ఒక సర్కిల్ ఇన్‌స్పెక్టరును సస్పెండ్ చేసింది.

ఇద్దరు పోలీసు డిప్యూటీఇన్‌స్పెక్టర్ ఇతర అధికారులు 11 మంది పోలీసు సూపరింటెండెంట్ల ఆదేశాలు ఉన్నాయి. ఇద్దరు పోలీసు సూపరింటెండెంట్లపై చేసిన ఆరోపణలపై గత జూలైనెల రోజులుగా తత్ఫలితంగా జరుగుచున్నది.

ఇటీవలి వరకు పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా వ్యవహరించిన శ్రీ ఎ.కె. సంజీయార్ పై చేసిన ఆరోపణలపై విచారణ జరుగుచున్నది.

శ్రీ సంజీయార్ కొంతకాలం పూర్వం క్రితం పోలీసు మాను యల్ సివిల్ డిఫెన్సు కైర్ సర్వీసుల ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా నియమితులైనారు.

పంచాంగం

శనివారం, ఆగస్టు 12

శ్వేతశ్రీ చాంద్రమాన ప్లవంగనామ సంవత్సర శ్రావణ శుక్ల పంచమి సాయంత్రం గం 8-15 నిం॥ వరకు. తదుపరి అష్టమి. స్వాతి. సాయంత్రం గం 8-56 నిం॥ వరకు. తర్వాత విశాఖ వర్జ్యం. రాత్రి గం. 9-15 నిం॥ నుండి గం. 10-46 నిం॥ వరకు.

ఆంధ్రభూమి

శనివారం, 12 ఆగస్టు 67

ఆందోళనల 'జాతీయకరణ'

ప్రజలను ఉత్తేజితులను చేయగల మహోద్యమాలు, మహత్తర సంఘటనలు లేక కాలం సాదాగా సాగిపోయేటప్పుడు, డార్విన్ సిద్ధాంతమైన "బలవంతుడిదే రాజ్య"మన్న పరిస్థితులు సైతం లేనప్పుడు బ్రతుకు నిస్సారంగా, చప్పగా కనిపించవచ్చు.

మన దేశానికి సంబంధించినంతమట్టుకు రక్తికట్టించే రసవత్తర సంఘటనలకు ఈ రోజులలో కొదువలేదు. పూర్తిగా అభివృద్ధి చెందిన దేశాలు, పాక్షికంగా అభివృద్ధి చెందిన దేశాలు, వర్ధమాన దేశాలలో ప్రతి దేశంలో కూడా రక్తికట్టించే సంఘటనలు అనేకం ఉంటుంటాయి. కొన్ని దేశాలలో ఇప్పటికీ అట్టి సంఘటనలు అంటే మోజు నశించలేదు. ఐతే చివరకుచూస్తే క్రియారూపం దాల్చని అట్టహాసం మాత్రమే మిగులుతుందని అనుభవం ద్వారా తెలుసుకుంటున్నాము.

ఢిల్లీలో ప్రధానమంత్రి నివాసం ఎదుట "ధర్నా" (బైఠాయింపుసమ్మె) జరపడానికి పశ్చిమబెంగాల్ మంత్రివర్గ సభ్యుల నిర్ణయాన్ని ఒక ఉదాహరణగా పేర్కొనవచ్చు. వాళ్ళ నిర్ణయం వర్తమాన రాజకీయ రంగంలో ఆరోగ్యకరమైన పరిస్థితి, ఎత్తుగడల గురించి బోలెడు విషయాలు తెలుస్తాయి.

ఆ రాష్ట్ర మంత్రుల నిర్ణయంపై వ్యాఖ్యానం అనవసరం. వాళ్ళు సాదాపౌరులు కాదు. భారత యూనియన్‌లో భాగమైన ఒక రాష్ట్ర ప్రభుత్వానికి సారథ్యంవహిస్తున్న మంత్రి పుంగవులు. తమ రాష్ట్రసమస్యపై ప్రధాని శ్రీమతి ఇందిరాగాంధీతో ప్రభుత్వ స్థాయిలో చర్చలు సాగించడానికి వాళ్ళకు అవరోధాలు యేమీ లేవు.

దానికి బదులు, "ధర్నా" పద్ధతిని వాళ్ళు నిర్ణయించుకొని ప్రభుత్వ వ్యవహారాల నిర్వహణకు ఒక కొత్త తొడుగు వేస్తున్నారు. ఒక రాష్ట్ర ప్రభుత్వ క్రమశిక్షణ, గౌరవ, మర్యాదలకు లోపం కలిగినప్పటికీ వాళ్ళ ప్రవర్తన వల్ల మన రాజకీయాలకు కొత్త శోభ వస్తుంది. క్రమశిక్షణ, గౌరవ, మర్యాదలు అంత ముఖ్యమైన విషయాలా ఏమిటి? మనకు కావలసిందల్లా రసవత్తరమైన సంఘటనలే!

బెంగాల్ మంత్రులు గైకొన్న నిర్ణయం ఒక అపూర్వమైన విషయం. కాని, రాజకీయాలకు కొత్తశోభ కల్పించడానికి కృషి సాగించకపోతే బ్రతుకు నిస్సారమై, చప్పగా ఉంటుంది.

ఇంతటి మహోజ్వలమైన సంకల్పాన్ని ముఖ్యమంత్రి శ్రీ అజయ్‌కుమార్ ముఖర్జీగారు అంగీకరించారా అనే విషయం తెలుసుకొనడానికి మనకు సాధ్యంకాదు. ఈ నిర్ణయంతో శ్రీ పి. సి. ఘోష్ ఏకీభవించారో లేదో తెలియదు. వీరిరువురూ కూడా తమ జీవితంలో ఎక్కువ భాగం కాంగ్రెస్‌లో గడిపిన వారే. ఇట్టి ఎత్తుగడలకు వారు స్వాభావికంగా వ్యతిరేకులని బల్లగుద్ది చెప్పవచ్చు

ఇప్పటికే అధోస్థాయికి చేరి ఉన్న మన రాజకీయాలు మరింత దిగ జారడానికి ఈ కొత్త ప్రయోగం తోడ్పడుతుంది. విశాఖపట్నంలో ఉక్కు ఫ్యాక్టరీ స్థాపన సమస్యపై నిరశన పత్రాల ద్వారా ప్రచారం పొందిన శ్రీ అమృతరావు, శ్రీ రామమోహనరావు లేదా శ్రీమతి సీతాదేవికి బదులు మన రాష్ట్ర మంత్రులు అరడజన్ మంది విశాఖ ఉక్కు ఫ్యాక్టరీ సమస్యపై ఢిల్లీలో "ధర్నా" జరపవచ్చు. వాళ్ళు నిర్వహిస్తున్న ఉన్నత పదవుల దృష్ట్యా వాళ్ళకు అఖిలభారత స్థాయిలో ప్రచారం లభిస్తుంది.

ఆందోళనలు జరపడమే తమ వృత్తిగా పెట్టుకున్న ప్రైవేటు పౌరులు మాత్రమే ఇంతవరకు "ధర్నా" పద్ధతిని అనుసరించేవారు. ఈ ఆయుధాన్ని మంత్రి పుంగవులు కూడా చేపట్టితే, వృత్తి ఆందోళనకారులు కొత్త వృత్తులను చూచుకోవలసి వస్తుంది.

ఈ రకంగా జరుగుతుంటే, అన్ని రకాల ఆందోళనలను మంత్రులే నిర్వహించే రోజులు రావచ్చు. అప్పుడు రాజకీయాల ప్రైవేటు, రంగంలో నిరుద్యోగం పెంపొందుతుంది. అలా చేయడం సబబేనా? అన్నిటినీ జాతీయం చేస్తున్న ఈ రోజులలో ధర్నాలు, సమ్మెలు, హర్తాళ్‌లు, తదితర కార్యకలాపాలను ప్రభుత్వమే ఎందుకు చేపట్టరాదు?

తమ నిర్ణయాన్ని ఉపసంహరించుకోవలసినదిగా బెంగాల్ మంత్రులకు కేంద్ర హోమ్‌మంత్రి శ్రీ వై. బి. చవాన్ విజ్ఞప్తి చేశారు. ఆయన సలహాపౌరుల ప్రాథమిక హక్కులకు భంగకరమైనది. మంత్రి పదవిని చేపట్టినవారు మాత్రం భారత పౌరులు కాకండా పోరుగదా.

ఇంతకూ ప్రజాక్షేమాన్ని పరమావధిగా ఎంచుకున్న అధికార ప్రముఖులను ప్రజల ఆకలిబాధ నిరంతరం దహించివేస్తుంటే, తమ సంకల్పాన్ని ఉపసంహరించుకోవాలని శ్రీ చవాన్ సలహా చెప్పడం ఎంతమాత్రమూ సబబుగాలేదు. అందువల్ల మన రాజకీయాలలో కొత్తశోభ కొరవడుతుంది.

అమెరికాలో యువకులు ఉద్రేకం తగ్గించుకోవడానికీ, ఉత్సాహం తెచ్చుకోవడానికి పేవోమాత్రలు వాడుతారని అంటారు. మనకు ఆ రెండు రకాల మాత్రల అవసరమే లేదు. మన రాజకీయాలు ఆ రెండిటి సమ్మేళనమే. మనం సాధించిన ఘనవిజయాలగురించి మన మంత్రుల ఉపన్యాసాలు తొలిరకానికి చెందినవికాగా, శాసనసభ్యులు క్షణంలో పార్టీలు మార్చడం, అధికారంకోసం కుస్తీలు పట్టడం, అప్పుడప్పుడు దౌర్జన్య చర్యలు, ఉజ్వల భవిష్యత్తు గురించిన వాగ్దానాలు రెండవ రకానికి సంబంధించినవి. రాజకీయాలు ప్రాథమిక అవసరాలను మిగహా శక్తినన్నీ కల్పిస్తున్నంత కాలం, మనం మానసిక సంతృప్తిని అలవరచుకోవడం అవసరం.

పదేళ్లలో పత్రికల సర్క్యులేషన్ రెట్టింపు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

భారత దేశంలో వార్తా పత్రికల సంఖ్య, గత పదేళ్ళ కాలంలో 42.7 శాతం పెరిగిందనీ, వేర్వేరు పత్రికల, సంచికల సర్క్యులేషన్ రెట్టింపుఅయిందనీ వార్తా పత్రికలకు సంబంధించిన రిజిస్ట్రార్ 1966వ సంవత్సరానికిగాను విడుదల చేసిన నివేదికలో తెలియ చేశారు. ఈ వార్షిక నివేదికను రేడియో, సమాచార శాఖ మంత్రి శ్రీ కె. కె. షా మూడు రోజుల క్రితం పార్లమెంటుకు సమర్పించారు.

మన దేశంలో దిన పత్రికల పెరుగుదల తీరు తెన్నులకు సంబంధించిన వివరాలు మరికొన్నిటిని తెలుసుకునేందుకు వీలుగా, ఈ సంవత్సరం మరింత విపులంగా పరిశీలన జరపడమయింది. ఇంతకాక 1966 లోనే మొదటి సారిగా వార్తా పత్రికల కాగితం పంపిణీ, సరఫరాలకు సంబంధించిన స్థితిగతులను గురించి పత్రికా రచనకు సంబంధించిన వివిధ రంగాలలో పని చేస్తూన్న మహిళల సంఖ్యను గురించి, పరిశీలన జరిపారు.

వార్తాపత్రికల, సంచికలకు సంబంధించిన అప్పీళ్ళ విచారణామండలి వారిచ్చిన తీర్పులలో కొన్ని ముఖ్యమైన వాటినికూడా ఈ వార్షిక నివేదికలో ఉదహరించారు. పత్రికలకూ, పుస్తకాల రిజిస్ట్రేషనుకూ సంబంధించిన 1867వ సంవత్సరపు శాసనం అమలు జరుగుతున్న తీరుగురించి తెలుసుకోనేందెకు ఈ తీర్పులు ఉపయోగ పడతాయి.

11,000 పత్రికలు

1966వ సంవత్సరాంతానికి దేశంలో వార్తాపత్రికలూ, సంచికలూ కలిసి, 10,977 ఉన్నాయి. 1965లో ఉన్నవి 10,186 మాత్రమే. వీటిలో 8,640 మామూలు వార్తా పత్రికలు, మిగిలిన వాటిలో వాణిజ్య సంస్థలు ప్రచురించే సంచికలు, మార్కెట్ ధర వర నివేదికలు, జ్యోతిషశాస్త్ర సంబంధమైన సంచికలు, కథలు వంటి వాటిని ప్రచురించే సంచికలు చేరతాయి.

వార్తా పత్రికలకు సంబంధించినంత వరకూ, హిందీ అగ్రస్థానం వహిస్తుంది. ఈ భాషలో 1,931 పత్రికలుఉన్నాయి. ద్వితీయస్థానం ఇంగ్లీషుది. ఆ భాషలో పత్రికల సంఖ్య 1,848.

1966లో, కొత్తగా 1,284 పత్రికలూ, సంచికలూ బయలు దేరాయి. 525 పత్రికలూ, సంచికలూ ఆగిపోయి వాయి. ప్రచురణ నిలిచిపోయిన పత్రికలు, సంచికలలో హెచ్చుభాగం హిందీ భాషలోనివే.

పత్రికల సంఖ్యనుబట్టి చూచినప్పుడు ఢిల్లీ, ప్రథమస్థానం వహిస్తుంది. అక్కడి నుంచి మొత్తం 982 పత్రికలు వెలువడుతున్నాయి. ద్వితీయ స్థానం బొంబాయిది. అక్కడి నుంచి వెలువడే పత్రికల సంఖ్య 888,460 పత్రికలతో మద్రాసు వాలుగో స్థానమూ, 169 పత్రికలతో హైదరాబాద్ అయిదవ స్థానమూ వహిస్తాయి. దేశం అంతటినుంచీ వెలువడే పత్రికలలో 40.25 శాతం ఢిల్లీ, బొంబాయి, కలకత్తా, మద్రాసు, హైదరాబాద్, బెంగుళూరు అహమ్మదాబాద్ నగరాలకు చెందినవే.

దిన పత్రికలు

మన దేశంలో 20 వేర్వేరు భాషలలో దినపత్రికలు వెలువడుతున్నాయి. మొత్తం, 46 భాషలలో పత్రికలూ, సంచికలూ అచ్చు అవుతున్నాయి. దిన పత్రికల్లో 15 ప్రధానమైన భాషల్లోనే కాక, చైనీస్, పోర్చుగీస్, కొంకణి, లూషాయ్ (మిజో,) మణిపుర్ భాషలలో వెలువడుతున్నాయి. అదేవిధంగా సంచికలు నేపాలి, అరబ్, ఫ్రెంచి, టిబెటన్, బర్మీస్, ఇండోనీషియన్, పుష్తు, పర్షియన్ - ఈ 8 విదేశీ భాషలతో సహా 81 ఇతర భాషలలోకూడా అచ్చవుతున్నాయి. వారానికి రెండుసార్లూ మూడు సార్లూ వెలువడే వాటితో సహా, 1961లో, మన దేశంలో మొత్తం 484 దిన పత్రికలు వెలువడుతూండేవి. 1966 వచ్చేసరికి, వీటిసంఖ్య 601కి, అంటే 24.2 శాతం పెరిగింది.

ఉత్తరప్రదేశ్‌లో ఉన్నన్ని దినపత్రికలు దేశంలో మరెక్కడాలేవు అక్కడి నుంచి 92 దినపత్రికలు వెలువడుతున్నాయి. 88 పత్రికలతో మహారాష్ట్ర ద్వితీయస్థానం వహిస్తుంది.

పత్రికల సర్క్యులేషన్

మామూలుగా తక్కువ సంఖ్యలో చెలామణిఅయ్యే పత్రికల సర్క్యులేషన్ క్రమక్రమంగా పెరుగుతూ ఉన్నదనీ, హెచ్చు సంఖ్యలో చెలామణి అయ్యే పత్రికల వర్గంలోకి వచ్చి చేరుతున్నాయనీ, ఆర్థికంగా అంతకంతకూ గిట్టుబాటయ్యేవిగా తయారవుతున్నాయనీ ఈ వార్షిక నివేదికలో తెలియ చేశారు.

1966 వ సంవత్సరపు తొలి అంచనాల ప్రకారం, వార్తాపత్రికలూ, సంచికలూ కలసి అయేదు మొత్తం 28కోట్ల 16లక్షల 90వేల ప్రతులు చెలామణి అయినట్లు తెలుస్తున్నది. 1965 తొలి అంచనాల ప్రకారం, పత్రికల, సంచికల సర్క్యులేషన్ 26కోట్ల 16లక్షల 78వేలు మాత్రమే.

1966లో ఆంగ్ల వార్తాపత్రికలదే అగ్రతాంబూలం. అవి 60వేల ప్రతులు అమ్ముడు పోయినై. హిందీ పత్రికలు 39 లక్షల 10 వేలు చెలామణి అయినాయి. తెలుగులో 9లక్షల 40 వేల ప్రతులు మాత్రమే చెలామణి అయినాయి. 1961-65 మధ్య అయిదేళ్ళ కాలంలో దేశంలో వార్తాపత్రికల చెలామణి 16.5 శాతం పెరిగినట్లు తెలుస్తున్నది.

1966 లో మొత్తం చెలామణిఅయిన పత్రికలు 2 కోట్ల 16 లక్షల 87 వేలలోనూ. దినపత్రికల సంఖ్య 63 లక్షల 20 వేలు. అంటే 29.1 శాతం అన్న మాట. ఇక్కడకూడా ఆంగ్ల పత్రికలదే పైచేయి.అవి 16లక్షల 51 వేల ప్రతులు అమ్ముడుపోయినాయి.

దేశం మొత్తం మీద చెలామణి అవుతున్న పత్రికలలోనూ సగానికిపైగా 51.2 శాతం, బొంబాయి కలకత్తా, మద్రాసు, ఢిల్లీ నగరాల నుంచి వెలువడినవే. 25.8 శాతం పత్రికలు. ఒక లక్షకు పైబడిన జనాభాగల పట్టణాలనుంచి వెలువడ్డాయి.

పాఠకుల సంఖ్యనుబట్టి చూచినప్పుడు,దేశంలోని రాష్ట్రాలన్నిటిలోకి అగ్రస్థానంవహించేది మహారాష్ట్ర).దేశం మొత్తంమీద చెలామణి అయిన 28కోట్ల 16 లక్షల 87 వేల ప్రతుల పత్రికలలోనూ ఒక్క మహారాష్ట్రలో 47లక్షల 80 వేలు అమ్ముడుపోయినై .40లక్షల 90 వేల ప్రతుల సర్క్యులేషన్‌లో మద్రాసు. ద్వితీయస్థానం వహిస్తుంది. అయితే 1966లో పత్రికల చెలామణి పెరుగుదల విషయంలో మాత్రం, హర్యానా ప్రథమస్థానం వహిస్తుంది. అక్కడ పత్రికల సర్క్యులేషన్ 14.1 శాతం పెరిగింది.

"ఆనందబజార్ పత్రిక"అన్న బంగాలీ పత్రిక సర్క్యులేషన్ ఇప్పటికి అన్నిటి కంటే ఎక్కువగా వున్నది. కలకత్తాలో ప్రచురించబడే ఈపత్రిక సర్క్యులేషన్ 1,77,242 ప్రతులు. ఒక లక్ష ప్రతులకు పైగా సర్క్యులేషన్‌వున్న దినపత్రికలు మరో 13 కూడా వున్నాయి. కలకత్తాలోని "బసుమతి" అన్న బెంగాలీ దినపత్రిక సర్క్యులేషన్ 1966 లోనే రెట్టింపుకు పైగా పెరిగింది.. ఈ పత్రిక ప్రతులు 1,51,975 అమ్ముడుపోతున్నాయి.

పేర్వేరు కేంద్రాలనుంచి వెలువడే దినపత్రికలన్నిటిలోకి "ఇండియన్ ఎక్స్‌ప్రెస్" అన్న ఆంగ్ల దినపత్రిక ఎక్కువ కేంద్రాలలో ప్రచురించబడుతున్నది. మొత్తం ఆరు పట్టణాలనుంచి ప్రచురించబడే ఈపత్రిక అన్ని ఎడిషన్‌కులకలిసి మొత్తం సర్క్యులేషన్ 3,52,106 ప్రతులు, ఆ తర్వాతస్థానం "నాంధీ" తన్న తమిళ దినపత్రికకు లభిస్తుంది. అన్ని ఎడిషన్స్‌కు కలిపి దీనిమొత్తం సర్క్యులేషన్ 2,65,940 ప్రతులు. ఇది నాలుగు కేంద్రాలనుంచి ప్రచురించబడుచున్నది.

యాజమాన్యం

మొత్తం 5,080 పత్రికలు వేర్వేరు వ్యక్తుల ఆధ్వర్యంకింద వున్నాయి. మొత్తం పత్రికలలో ఇవి నూటికి58.2 వంతులు వుంటాయి. పత్రికలమొత్తం సర్క్యులేషన్ ఈ పత్రికల శాలూకు సర్క్యులేషన్ నూటికి 29.8 వంతులు వుంటుంది. సర్క్యులేషన్ విషయంలో వీటికి ద్వితీయస్థానం లభిస్తుంది. సంఘాలు, సంస్థలు నిర్వహిస్తున్న పత్రికలు, మొత్తం పత్రికలలో నూటికి 20.8 వంతులు వుంటాయి. ఎక్కువ సర్క్యులేషన్ ఉన్నపత్రికలు, జాయింట్ స్టాక్ కంపనీలఆధ్వర్యం కిందఉన్నాయి. మొత్తం పత్రికలలో ఇటువంటి పత్రికల సంఖ్య నూటికి 5.8 వంతులుమాత్రమే వున్నప్పటికీ వీటి సర్క్యులేషన్ ఈ దేశంలో ప్రచురించబడుతున్న పత్రికలన్నిటికీ కలిపి మొత్తం సర్క్యులేషన్‌లో నూటికి39.2 వంతులువుంటుంది 1965లో వీటి సర్క్యులేషన్ నూటికి 35.2 వంతులు.

1966లో సమిష్టి యాజమాన్యకింద మొత్తం 57 పత్రికలు వున్నాయి. 1965లో వీటిసంఖ్య 59 వుండేది. 1966లో ఈ పత్రికల సర్క్యులేషన్, 1965వసంవత్సరంతోపోలిస్తే స్వల్పంగా తగ్గినట్లు కనిపిస్తున్నది. అన్ని పత్రికలు కలిపి మొత్తం సర్క్యులేషన్,1965లో నూటికి 25.3 వంతులు వుండగా. 1966లో ఆసంఖ్య 24.6 వంతులయింది 1965లో 145 దినపత్రికలు సమిష్టి యాజమాన్యంకింద వుండేవి. ఈపత్రికల సంఖ్య 1966లో 154కు పెరిగింది. వీటి సర్క్యులేషన్ కూడా 48లక్షల నుంచి 46 లక్షల ప్రతులకు పెరిగింది. పత్రికల మొత్తం సర్క్యులేషన్‌లో వీటిది నూటికి 78.6వంతులు.

రాజకీయ సంఘాల యాజమాన్యం కింద 77 వార్తా పత్రికలు వున్నాయి. వీటన్నిటికీకలిపి మొత్తం సర్క్యులేషన్ 1.24 లక్షల ప్రతులు. ఈ దేశములో పత్రికలన్నిటికీ కలిపి మొత్తం సర్క్యులేషన్‌లో ఇది నూటికి 0.6 వంతులు వుంటుంది. భారత జాతీయ కాంగ్రెస్ ఆధ్వర్యం క్రింద 36 పత్రికలు, కమ్యూనిస్ట్ పార్టీల ఆధ్వర్యం క్రింద 23 పత్రికలు, ప్రజాసోషలిస్ట్‌పార్టీ ఆధ్వర్యం క్రింద 5 పత్రికలు వున్నాయి.కాంగ్రెస్ ఆధ్వర్యం క్రిందవున్న పత్రికల సర్క్యులేషన్ 42,402 ప్రతులు. అదేవిధంగా, కమ్యూనిస్టు పార్టీల ఆధ్వర్యం క్రింద వున్న పత్రికల సర్క్యులేషన్ 77,849 ప్రతులు. ప్రజాసోషలిస్టుపార్టీ అధ్వర్యం క్రిందవున్న పత్రికల సర్క్యులేషన్ 4 814 ప్రతులు.

1966 అంతానికి దినపత్రికలు (వారానికి రెండుసార్లు, మూడుసార్లు ప్రచురించబడే పత్రికలతోసహా) సగటున 15.4 సంవత్సరాలు పనిచేస్తున్నట్లుగాను, సంచికలు సగటున 9.6 సంవత్సరాలు పనిచేస్తున్నట్టుగాను పరిశీలనలవల్ల తేలింది.

ఈదేశంలో దినపత్రికలలో "కాంబే సమాచార్" అన్న గుజరాతీ పత్రిక అన్నిటిలోకీ ఎక్కువకాలంనుంచి ప్రచురించబడుతున్నది. 1822లో ఈ పత్రిక యేర్పాటు చేయబడింది. ఇతర పత్రికలలో "కలకత్తా రెవ్యూ" (ఇంగ్లీషు) అన్నిటిలోకీ దీర్ఘకాలంగా ప్రచురించబడుతున్నది. ఇవేకాకుండా. మరో నాలుగు ఇంగ్లీషు దినపత్రికలు, గుజరాతీ దినపత్రికలు, ఆరు సంచికలు వందేండ్ల పైనుంచి ప్రచురించబడుతున్నాయి.

50ళ్ళ పైగామ 100 ఎళ్ళకు తక్కువగాను ప్రచురించబడుతున్న వాటిలో 20దినపత్రికలున్నాయి వీటిలో 7 ఇంగ్లీషు పత్రికలు. బెంగాలీ పత్రిక ఒకటి. మళయాళంపత్రికఒకటి. మరాఠీ పత్రిక ఒకటి. తమిళపత్రికలువి నలుగు పత్రిక ఒకటి. ఉర్దుపత్రికలు రెండు, రెండుభాషలలో ప్రచురించబడే పత్రిక ఒకటి. వీటిలో వున్నాయి. 149 సంచికలు ఈవర్గానికి చెందినవి వున్నాయి.

గడిచిన ఐదేళ్ళలోను 203 దినపత్రికల ప్రచురణ ప్రారంభించాయి.

వార్తా సేకరణ

వార్తా సేకరణ అన్నది ఆధునిక దినపత్రికల నిడులలో ప్రధానమైనది. ప్రెస్ ట్రస్టుఆఫ్ ఇండియా, యునైటెడ్ న్యూస్ ఆఫ్ ఇండియా. హిందుస్థాన్ సమాచార్ అన్న మూడు పెద్ద వార్తా సంస్థలు పత్రికలకు వార్తలను సమకూరుస్తుంటాయి. వీటికితోడు, 11విదేశీ వార్తా సంస్థలు కూడా వున్నాయి. భారతీయ వార్తా సంస్థలలో ఒకదానికి గానీ రెండిటికిగానీ లేదామూడువార్తా సంస్థలకుగానీ చందాచెల్లిస్తున్న దినపత్రికలు, 1966 లో 278 వున్నాయి. అతకుముందు సంవత్సరంలో ఈ పత్రికల సంఖ్య 262 మాత్రమే. అంతేగాకుండా. 230 దిన పత్రికలు 8,149 మంది విలేకరులను నియమించాయి. వీరిలో 79మందిని విదేశాలలోవుంచారు. 186 పత్రికలు మాత్రమే విదేశీ వార్తా సంస్థలకు చందాలిస్తున్నాయి. వార్తా పత్రికలలో ఎక్కువ భాగానికి వీటి ఉపయోగం యింకా లభించవలసి వున్నది.

సిబ్బంది

సంపాదక వర్గంలో 2,187 మంది సిబ్బంది వున్నట్టు 294 వార్తా పత్రికలు సమకూర్చిన సమాచారంబట్టి తెలుస్తున్నది. వీరిలో 15 మంది వనితలు. వ్యాఖ్యానకర్తలుగానీ వ్యాపార రచయితలుగానీ. 708 మంది పత్రికా రచయితలు 216 పత్రికలలో పనిచేస్తున్నారు. వీరిలో ఏడుగురు వనితలు. 159 మంది ఫోటోగ్రాఫర్లు, 50 మంది కార్టూన్ నిపుణులుగాను. ఆరుగురు

(మిగతా 6వ పేజీలో)

భాషా సమస్యపై నెహ్రూ హామీలను చట్టబద్ధం చేసే బిల్లు వాయిదా

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (పి.టి.ఐ)

ఇంగ్లీషుకు అధికారిక సహభాషాప్రతిపత్తిని ఇచ్చే విషయమై హిందీయేతర ప్రాంతాల ప్రజలకు నెహ్రూ ఇచ్చిన హామీలను చట్టబద్ధంకనే భాషాబిల్లును వాయిదావెయ్యాలని కేంద్ర మంత్రి వర్గం నిశ్చయించింది.

ఈ బిల్లును పార్లమెంటు ప్రస్తుత సమావేశంలో ప్రతిపాదించాలనిలోగడ నిర్ణయించారు. కొంతకాలం క్రితం ఈ బిల్లును అభిప్రాయాలకోసం కొందరు ముఖ్యమంత్రులకు పంపించారు.కొందరు ఇంకా సమాధానాలు వ్రాయలేదు. లోక్ సభ బడ్జెట్ సమావేశాలు ఈనెల 12వ తేదీన రాజ్యసభ సమావేశాలు 18వ తేదీన సమావేశమౌతున్నందున బిల్లును ప్రస్తుత సమావేశాలలో ప్రతిపాదించడం అసంభవమని అనుకొంటున్నారు.

పాఖాల చెరువు కాల్వల మరమ్మతుకై రైతుల విజ్ఞప్తి

నర్సంపేట ఆగస్టు 11

వరంగల్ జిల్లా నర్సంపేట తాలూకాలోపాఖాలచెరువుకాల్వలకుగండ్లుపడినందున ఈకాల్వులలో పూడిక పేరుకొనిపోయినందున పొలాలకునీరునక్రమంగా అందడం లేదు. దాదాపు రెండువేల ఎకరాలలో నాట్లు పడలేదు.

పాఖాలచెరువు ఆయకట్టు రైతులు ఇటీవల నర్సంపేట తహశీల్దారునకు, ఇరిగేషన్ అసిస్టెంట్ ఇంజనీర్‌కు సమర్పించిన మెమొరాండంలో పై విషయం వెల్లడించారు.

కాల్వల మరమ్మతుకు పనులు ప్రారంభించినప్పటికి, గండ్లు సక్రమంగా పూడ్చడంలేదనీ, పట్టిపట్టడం కూడా సక్రమంగా జరుగడం లేదు. కాబట్టి ఈ మరమ్మతులవల్ల ప్రయోజనం లేకుండా ఉన్నదని ఈ మెమొరాండంలో వివరించారు.

కాల్వలలో పూడిక తీయడానికి వెంటనే ఏర్పాటుచేసి పొలాలకు నీరు అందేట్టుగా చూడాలని రైతులు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేసారు.

చిన్నతరహా పరిశ్రమల రంగంలో మాంద్యంపై దర్యాప్తునకు కమిటీ

న్యూఢిల్లీ, ఆగస్టు 11

చిన్నతరహా పరిశ్రమల రంగంలో ఇటీవల మాంద్యం యేర్పడటానికిగల కారణాలను పరిశీలించి, పరిస్థితి తట్టుకోటానికి తగు పద్ధతులు సూచించేందుకుగాను చిన్నతరహా పరిశ్రమలబోర్డు, డాక్టర్ పి. ఎస్. లోకనాథన్ నాయకత్వం కింద, పరిశీలనా బృందాన్నొకదాన్ని యేర్పాటుచేసింది. రెండు రోజులపాటు జరిగిన చిన్నతరహా పరిశ్రమలబోర్డు సమావేశం నిన్న ఇక్కడ సమాప్తమైంది.

ఈ బృందం మూడు నెలలలో తన నివేదికను సమర్పిస్తుంది. ఈ మాంద్యం ఫలితంగా దెబ్బతిన్న పరిశ్రమలను గుర్తించి, తీవ్రంగా అభివృద్ధిపరచటానికి కొన్ని పరిశ్రమలను ప్రత్యేకంగా ఎన్నిక చేయటానికిగల అవకాశాలను పరిశీలిస్తుంది.

చిన్నతరహా పరిశ్రమలబోర్డు సమావేశానికి కేంద్ర పారిశ్రామికాభివృద్ధి కంపెనీ విషయాలశాఖమంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీ అహమ్మద్ అధ్యక్షత వహించారు. 18 రాష్ట్రాలు, కేంద్ర పాలిత ప్రాంతాల శాఖలకు పరిశ్రమల శాఖా మంత్రులు దీనికి హాజరయ్యారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా అధ్యక్షుడు శ్రీ బి. టి. దేసాయి,రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా డెప్యూటీ గవర్నరు శ్రీ ఎ. లక్షీ, చిన్నతరహా పరిశ్రమల ప్రతినిధులు, వివిధ ప్రభుత్వ సంస్థల ప్రతినిధులు, ప్రభుత్వేతర సంస్థల ప్రతినిధులు మొదలైనవారు కూడా ఈ సమావేశానికి హాజరయ్యారు.

చిన్నతరహా పరిశ్రమల రంగానికి వెన్నెంటనే ఆర్థిక సహాయాన్ని అధికం చేయవలసివుందని కోరడమైంది.ప్రత్యేక ఆర్థిక సంస్థను యేర్పాటుచేయాలని చిన్నతరహా పరిశ్రమలబోర్డు ఇంతకు మునుపు చేసిన సిఫారసు గురించి ఈ సమావేశంలో చర్చించారు.

కుటుంబనియంత్రణ పథకాల సాఫల్యం

మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 11 (యు. ఎన్. ఐ)

జనాభా రేటును తగ్గించడంలో కుటుంబనియంత్రణ కార్యక్రమాలు మంచిపరిణామాలను ఇస్తున్నట్టు కొన్ని ప్రాంతాలలో జరిగిన పరిశీలనల వల్ల వెల్లడైనది.

"లూప్" కార్యక్రమం ద్వారా అస్సామ్‌లో జనాభా రేటు వెయ్యికి 38 నుండి 32 వరకు తగ్గినది.

ప్లానింగ్ సభ్యులతో కూడిన సలహా సంఘ సమావేశంలో మంత్రి శ్రీ బి. ఎస్. మూర్తి పై విషయం తెలియ చేసారు.

ఈ సారి జనాభా లెక్కల సేకరణ జరిగినప్పుడు మాత్రమే కుటుంబ నియంత్రణ కార్యక్రమాల ఫలితాలను గురించి పూర్తి వివరాలు వెల్లడికాగల వని శ్రీ మూర్తి చెప్పారు.

సింహళంలోకూడా మావో బ్యాడ్జీల అవతరణ

కొలంబో, ఆగస్టు 11 (పి.టి.ఐ.)

మావో బ్యాడ్జీలు సింహళానికికూడా సరఫరా కావడం ఆరంభమైనది

దాదాపు రెండువందల బ్యాడ్జీలు కల ఒక పార్శిల్ ఇక్కడి చైనా రాయబార కార్యాలయం పేరటవచ్చినది. అయితే విదేశాంగశాఖ ఆదేశాలకోసం వేచిచూస్తు కస్టమ్స్ అధికారులు ఆ పార్శిల్ బట్వాడా కాకుండా నిలిపివేసినట్టు డైలీమిర్రర్ పత్రిక వ్రాసింది.

జర్మాలో చైనా వ్యతిరేకోద్యమం జరగడానికి ఆబ్యాడ్జీ దేకారణం.

పెదవూర సమితిలో కుటుంబ నియంత్రణ శిబిరం

పెదవూర, ఆగస్టు 11

పెదవూర సమితిలో కుటుంబనియంత్రణ శిబిరం ఇటీవల నిర్వహించబడినది డాక్టర్ పి. కృష్ణారెడ్డి (పెద దేవులపల్లి మెడికల్ ఆఫీసరు) 8 మందికి వాసెక్టమి ఆపరేషన్లుచేశారు. సమితి అధ్యక్షుడు శ్రీ కె. నారాయణరెడ్డి, కుటుంబనియంత్రణ యొక్క ప్రాముఖ్యముగురించి ప్రసంగించారు. శ్రీ కె. విశ్వనాథం హెల్త్ ఇన్స్పెక్టరు వందన మర్పణ జేశారు.

ప్రజావాణి

బిక్కనూరులో ఎరువుల సరఫరా

ఆర్యా,

రాష్ట్ర అవసరాలకు సరిపడే ఎరువులు నిల్వయున్నట్లు గతనెల 25వ తేదీన రాష్ట్ర శాసనసభలో సహకార శాఖ మంత్రి ప్రకటించారు. కాని కామారెడ్డి తాలూకాలోని దోమకొండ సమీపంలోఉన్న బిక్కనూరుగ్రామంలో రైతులకు ఒక ఎకరము మొక్కజొన్న వేసియున్న వారికి పన్నెండున్నరలోలు, ఒక ఎకరము వరి వేసియున్న వారికి 50 కిలోలు ఇస్తున్నారు. చెరకు పెట్టియున్న వారికి అసలు ఇవ్వడము లేదు. ఇట్లు ఇచ్చుచున్న ఎరువులను బిక్కనూరునుండి 8 మైళ్లు వెళ్ళి తెచ్చుకోవలెనన్న సగముసంచి, పావుసంచి గోదాముముడి విడుదల చేయరు. సగముసంచి. పావుసంచికోసం వచ్చియున్నవారు పూర్తిసంచి తీసుకొనే వారు వచ్చేవరకు అనగా రెండుమూడు రోజులు అచ్చటే యుండవలసి వచ్చుచున్నది

ఇక ఎరువులబస్తాలు తీసుకొన్నవారు తూకము వేసుకొని చూడగా పదిశాతం 15 శాతం తక్కువ ఉంటుంది. ఇట్లు జరగడానికి ఎరువుల శక్తిలేయువారిలోనూ లేక. రవాణాలో కలుగు నష్టమా తెలియదు. సంచికియెన్నియో రంధ్రములు చేయబడి యుండును. ఇట్టి నష్టము ఎవరివల్ల కలుగుచున్నదో తెలియడంలేదు.

కావున ఇకముందు ఎరువులు సక్రమంగా. సమృద్ధిగా రైతులకు లభించునట్లు తగిన ఏర్పాట్లు చేయాలని కోరుచున్నాము.

బిక్కనూరు. ఒక రైతు

* * *

కమ్మర్‌పల్లిలో గోధుమల కొరత

ఆర్యా!

నిజామాబాద్ జిల్లా ఆర్మూరు తాలూకాలో కమ్మర్ పల్లి అనుగ్రామములో గోధుమలు సక్రమంగా లభించడంలేదు. ప్రజలు చాల ఇబ్బందిలోపడివున్నారు 10 వేల

పత్రికల సర్క్యులేషన్

(2వ పేజీ తరువాయి)

ఆర్టిస్టులుగాను, ఇద్దరు కార్టోగ్రాఫర్లుగాను పనిచేస్తున్నారు.

కలకత్తానుంచి వెలువడే "స్టేట్స్‌మన్" పత్రికకు అన్ని పత్రికలలోకీ నిల్చింది ఎక్కువ. ఈ పత్రికలలో 1248 మంది పనిచేస్తున్నారు. వీరిలో 51 మంది పత్రికా రచయితలు. మద్రాసులోని "హిందు" పత్రిక నిల్చింది 1.110 మంది. వీరిలో 111 మంది పత్రికా రచయితలు. దినపత్రికలన్నిటిలోకీ "హిందు" పత్రికలో పత్రికా రచయితలు ఎక్కువగా ఉన్నారు. పేర్కొదగు కేంద్రాల నుంచి వెలువడుతున్న ఇండియన్ ఎక్స్‌ప్రెస్ పత్రికలో 2.903 మంది పని చేస్తున్నారు. వీరిలో 445 మంది పత్రికా రచయితలు.

ఒకే ఒక్క వ్యక్తి నిర్వహిస్తున్న పత్రికలు దేశంలో ఆరు వున్నాయి.

పత్రికలు, వంచికలు దేశంలో ప్రతి 10 లక్షల మంది జనాభాకు, సగటున 17 పత్రికలు, లభ్యపడుతున్నాయి. వీటి సర్క్యులేషన్ (1966 సంవత్సరంలో సర్క్యులేషన్‌కు సంబంధించిన తొలి అంచనాల ప్రకారం) 4 ప్రతులు.

ప్రకటనల మూలంగా ఆదాయం

35 పత్రికలకు ప్రకటనలమూలంగా లభించిన ఆదాయం వాటి మొత్తం ఆదాయంలో నాలుగింట ఒక వంతుకు తక్కువగా వున్నట్టు. 266 దిన పత్రికలు అందచేసిన సమాచారాన్ని పరిశీలించగా తెలిసింది. అయితే 125 పత్రికలకు ఈ విధమైన ఆదాయం నూటికి 25 నుంచి 49 వంతులవరకు, 85 పత్రికలకు నూటికి 50 నుంచి 75 వరకు వున్నది. 21 దిన పత్రికలకు ఈ విధంగా సమకూడే ఆదాయం వాటి మొత్తం ఆదాయంలో నూటికి 75 వంతులు పైగా ఉన్నది. అయినా ఈ 21 దినపత్రికలు చిన్నవరహా వార్తాపత్రికలు.

సమాచారాన్ని సమకూర్చిన మొత్తం 830 దినపత్రికలలోనూ 147 పత్రికలు మొత్తంలో నూటికి 25 నుంచి 39 వంతులు స్థలాన్ని ప్రకటనలకోరకు వినియోగించాయి. 120 పత్రికలలో నూటికి 25 వంతులకు తక్కువగాను, 40 పత్రికలలో నూటికి 40 నుంచి 50 వంతులవరకు స్థలాన్ని ఇందుకై వుపయోగించాయి. ఒకే ఒక పత్రికమాత్రం నూటికి 60 వంతులకు పైగా స్థలాన్ని ప్రకటనలకోరకు వినియోగించింది.

వార పత్రికలు మొదలైన వాటి సంఖ్య, చలామణి కూడా క్రమంగా పెరిగింది. 1961లో ఇటువంటి పత్రికల సంఖ్య 6,137 మాత్రమే కాగా 1966 లో వీటిసంఖ్య 8039కి పెరిగింది. అంటే [illegible] పెరిగింది. వీటి చెలామణి 1961లో 152 లక్షలు మాత్రమే కాగా ఈ సంఖ్య 1966 లో 155.67 లక్షలకు పెరిగింది.

ఇతర పత్రికల కంటె మాస పత్రికల సంఖ్య చెలామణి చెప్పుకో దగినంత ఎక్కువగా పెరిగింది. మాస పత్రికల సంఖ్య 3603 కూ వాటి ప్రతుల చెలామణి 70,60,000 కూ పెరిగింది. తర్వాత చెప్పుకోదగినవి వార పత్రికల సంఖ్య 2403 కూడి వాటి ప్రతుల చెలామణి 58,83,000 కూ, పెరిగింది. పక్ష పత్రికలు 870 మాత్రమే ఉన్నాయి.

భాషలవారీగా చూస్తే ఇంగ్లీషు వార, మాస పక్ష పత్రికలు మొదలైన వాటి చెలామణి మిగతావాటి అన్నింటికంటె ఎక్కువ. ఈ పత్రికల ప్రతులు 39.08 లక్షల చొప్పున చెలామణి కాగా తర్వాత చెప్పుకోదగిన హిందీ పత్రికలు 31,00 లక్షలు, తమిళ పత్రికలు 20.19 లక్షలు చెలామణిఅవుతున్నాయి. మిగతా ఏ ఇతర భాషా పత్రికల చెలామణి 10లక్షలకు మించలేదు. సంస్కృత వార, పక్ష మాసపత్రికల చెలామణి అన్నింటికంటె తక్కువ. ఇవి 12,00 మాత్రమే చెల్లుబడి అవుతున్నాయి. అలాగే ఇంగ్లీషు వార పత్రికలు మొదలైన వాటి సంఖ్య 1,782 కాగా హిందీపత్రికలసంఖ్య 1,764, ఉర్దూపత్రికల సంఖ్య 702, బెంగాలీ పత్రికల సంఖ్య 554 మాత్రమే వీటిలో కొన్ని కేవలంగా వైజ్ఞానిక శాస్త్రం, మతం, సాంఘిక శాస్త్రం, పరిశ్రమలు. మొదలైన విషయాల మాత్రమే వానే పత్రికలు నప్పటికీ ఎక్కువ భాగం వార్తలు, ప్రస్తుత వ్యవహారాలు వివరించే పత్రికలు, వీటి తర్వాత చెప్పుకోదగిన సంఖ్యలో సాహిత్య పత్రికలు.

మద్రాసునుంచి వెలువడే 'కుముదం' అనే తమిళ వారపత్రిక మిగతా భారతీయ వారపత్రికలన్నింటికంటె చెలామణి ఎక్కువ. ఈ వార పత్రిక ప్రతులు 3,26,500 చెల్లుబడి అవుతున్నాయి. కుముదం తరువాత లక్ష ప్రతులకు పైగా చెల్లుబడి అవుతున్న మరో ఏడు వారపత్రికలు ఉన్నాయి. వారపత్రికలు కాక ఇతర పత్రికలలో ఉత్తర ప్రదేశ్‌లోని గోరఖ్‌పూర్ నుంచి వెలువడే "కల్యాణ్" అనే హిందీమాస పత్రిక ప్రతులు 1,49 419 చెలామణి అవుతున్నాయి. ఆదివారం లక్షకుపైగా చెలామణి కల మరో మూడు పత్రికలున్నాయి.

కేంద్ర, రాష్ట్రప్రభుత్వాలతో చెందిన వివిధశాఖలు 1966లో 403 ప్రచురణలు వెలువరించాయి. వీటిలో 217 కేంద్ర ప్రభుత్వం. 186 రాష్ట్ర ప్రభుత్వాలు ప్రచురించాయి. వీటి చెలామణి 9 లక్షల దాకాఉన్నది. మిగతా అన్ని రాష్ట్రాల కంటే అధిక సంఖ్యలో ఉత్తరప్రదేశ్ రాష్ట్రప్రభుత్వం 26 వార, పక్షపత్రికలు ప్రచురించింది.

వార్తా పత్రికల ప్రచురణకు అత్యంత ప్రధానమైన న్యూస్ ప్రింట్ ఎక్కువగా విదేశాలనుంచి దిగుమతి అవుతున్నది. దేశంలో తయారయ్యే ఈ రకం కాగితం 25,000 మెట్రిక్ టన్నుల వరకు 1.817 వార్తా పత్రికలకు సరఫరా చేస్తున్నారు. ఇదికాక 1966లో కెనడా, స్కాండినేవియన్ దేశాలు అమెరికా, రష్యా, పోలాండ్, చెకోస్లోవేకియా దేశాలనుంచి 131700 మెట్రిక్ టన్నుల న్యూస్ ప్రింట్ తెప్పించుకొన్నాం.

లభ్యమైన న్యూస్ ప్రింట్‌లో 84.6 శాతం దిన పత్రికలకు, 11.8 శాతం వార పత్రికలకు 3.6 శాతం మిగతా రకాల వార్తా పత్రికలకు కేటాయిస్తున్నారు.

మిగతా అన్ని పత్రికలకంటె ఎక్కువగా 441 హిందీ పత్రికలకు న్యూస్ ప్రింట్ లభిస్తున్నది. తర్వాత పేర్కొనతగిన 258ఉర్దూపత్రికలకు, 197ఇంగ్లీషు పత్రికలకూ, 170 గుజరాతీపత్రికలకు, 164 మరాఠి పత్రికలకు, 114 తమిళ పత్రికలకు న్యూస్‌ప్రింట్ కోటా లభిస్తున్నది. మొత్తం పత్రికల సంఖ్యలో ఇంగ్లీషు పత్రికల సంఖ్య 10.8 శాతమే అయినా వీటికి న్యూస్ ప్రింటు మొత్తంకోటాలో 32.6 శాతం కేటాయిస్తున్నారు. ప్రతి లక్షమంది పౌరులకు సగటున 80.28 మెట్రిక్ టన్నుల న్యూస్‌ప్రింట్ లభిస్తున్నదని అంచనా.

న్యూజ్ ప్రింట్ కోటాకు సంబంధించి ఇతర సౌకర్యాలకుసంబంధించి 1966లో 71 కేంద్రాలనుంచి వెలువడే 698 పత్రికల శాలూకు అభ్యర్థనల విషయమై దర్యాప్తు జరిగింది. 1962లో 172 పత్రికలకు సంబంధించి, 1963లో 467 పత్రికలకు సంబంధించి, 1964లో 418 పత్రికలకు సంబంధించి, 1965లో 680 పత్రికల శాలూకు అభ్యర్థనలకు సంబంధించి ఇలా దర్యాప్తు జరిగింది. 1966లో వివిధ పత్రికల చెలామణి అసలు ఉన్నదానికంటె రోజుకు 9,48,066 ప్రతులు ఎక్కువ చెప్పుకొన్నట్లు కనుగొన్నారు.

ఆయా పత్రికల చెలామణి సరిగ్గా ఎంత ఉన్నదో నిర్ణయించి, తదనుగుణంగా న్యూస్ ప్రింట్ కోటా నవరించడం జరిగింది. ఇందుమూలంగా రూ. 23.9లక్షల విలువమేరకు విదేశీ మారకద్రవ్యం ఆదాలావడంతోపాటు న్యూస్‌ప్రింట్ వివిధ పత్రికలకు సమానంగా పంపిణీ చేయ్యడానికి అవకాశం కలిగింది.

తెలుగులో 15 దినపత్రికలు వెలువడుతున్నాయి. తెలుగు దినపత్రికల చెలామణి 1.89.000 వరకు ఉన్నది. ఆంధ్రప్రదేశ్ నుంచి వెలువడే వివిధ దినపత్రికల చెలామణి 2,59.000 వరకు ఉన్నది హైదరాబాద్ నగరం నుంచి మొత్తం 168 వార్తాపత్రికలు వెలువడుతున్నాయి.

గుప్త పోకడల నిరోధానికి శాసనం ముసాయిదా సిద్ధం

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (పి.టి.ఐ)

గుప్తవ్యాపార ధోరణులను, కొందరు పారిశ్రామిక పెత్తందారులు లేదా వ్యాపార సంస్థలలో ఆధిక్యత కేంద్రీకృతం కావడాన్ని అరికట్టడానికై రూపొందించిన శాసనం ముసాయిదాను నిన్న కేంద్రమంత్రివర్గం ఆమోదించింది.

గుత్తాధిపత్య ధోరణుల పరిశీలనా సంఘం బృహత్ నివేదికలో సూచించిన చిత్తు బిల్లుకంటె ఈ ముసాయిదా కొన్ని అంశాలలో మెరుగైనదని అంటున్నారు. పారిశ్రామిక లైసెన్సింగ్ విధానం, ప్లానింగ్‌లపై డాక్టర్ ఆర్. కె. హజారీ సమర్పించిన శాస్త్రీయ నివేదికలోని కొన్ని సిఫార్సులనుకూడా ఈ బిల్లులో చేర్చినట్టు తెలుస్తున్నది.

ఈ ముసాయిదా రెండు రోజులలో సిద్ధం కాకపోయినట్టయితే లోక్ సభలో ప్రవేశపెట్టడం సాధ్యంకాకపోయినా, రాజ్యసభ ఆగస్టు 18వ తేదీన వాయిదా పడటానికిముందే ప్రభుత్వం దీనిని అసభలో ప్రవేశపెడుతుంది.

గుత్తాధిపత్య ధోరణుల పరిశీలనకు చట్టంద్వారా కమిషన్‌ను నియమించడానికి ఈశాసనం అవకాశంకల్పిస్తుంది. ఈకమిషన్‌లో కంపెనీ వ్యవహారాలు, తదనుబంధ విషయాలలో నిపుణులైన వారు సభ్యులుగాఉంటారు. సుప్రీంకోర్టు న్యాయమూర్తి ఈకమిషన్‌కు అధ్యక్షుడుగా ఉంటారు.

భారీ వర్షాలవల్ల బదరీనాథ్ - కేదారినాథ్ రోడ్డుకు గండ్లు

శ్రీనగర్, ఆగస్టు 11 (యు. ఎన్. ఐ)

గత 24 గంటలలోగా కుంభవృష్టిగా కురుస్తున్న వర్షాలవల్ల బదరీనాథ్ - కేదారనాథ్ రోడ్డుపై పెద్దు చోట్లగండ్లు పడ్డాయి. ఈరోడ్డు మార్గాన ప్రయాణం చేస్తున్న యాత్రికుల ప్రయాణాలకు ఆటంకాయ మేర్పడింది.

శ్రీనగర్ - రుద్రప్రయాగ రోడ్డు కూడా వర్షాలవల్ల దెబ్బతిన్నది. ఈరోడ్డులోని బంకారా-నర్కోట మధ్య భాగము పూర్తిగా దెబ్బతిని పోయింది రోడ్డుపై ఎర్పడిన అవరోధాలను తొలగిస్తున్న ఒక కార్మికుడు పల్లి విరిగిపడి మృతి చెందాడు. ఈ సంఘటనలో మరి కొందరు కార్మికులు యాత్రికులుగాయపడ్డారు. నర్కోట సమీపాన రోడ్డుకు తిరిగి అవరోధమేర్పడింది. నరిహార్ద రోడ్డు నిర్మాణాలు నిల్చింది రోడ్డుపై పర్వడిన అవరోధాలను తొలగించడానికి చర్యలు గైకొంటున్నారు.

4 లక్షల వ్యయంతో మహబూబ్ నగర్ జిల్లాలో రోడ్లనిర్మాణం

మహబూబ్‌నగర్, ఆగస్టు 11

మహబూబ్‌నగర్ జిల్లాలో ఈ దిగువ పేర్కొన్న రోడ్ల నిర్మాణానికి జిల్లా పరిషత్తు నాలుగు లక్షల 8 వేల రూపాయలు మంజూరు చేసినది.

నింగవల్లనుండి తెల్లారపల్లివరకురోడ్డు నిర్మించడానికి 60 వేలు, తకిలేనుంచి బిజ్వార వరకు రోడ్డు నిర్మాణానికి 58 వేలు, మాన్యకొండ దేవాలయం వరకు రోడ్డు నిర్మించడానికి 60 వేలు ఉమామహేశ్వరం దేవాలయం వరకు రోడ్డు నిర్మించడానికి 60 వేలు కల్వకుర్తి నుండి పెబ్బగల్‌కు రోడ్డునిర్మాణానికై 65 వేలు, కల్వకుర్తి నుండి నాగర్ కర్నూలుకు రోడ్డు నిర్మించడానికిమరో 65 వేలు, ఎల్లాలదేవనూరును డికోడంగల్‌కు రోడ్డు నిర్మించడానికి 60 వేల రూపాయలు మంజూరు చేసారు.

ఈ నెల 7 వ తేదీన ఇక్కడ శ్రీ కె. కె. రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశములో పైవిధంగా నిర్ణయించారు.

వేతనాల కమిషన్ విస్తరణకు బెంగాల్ మంత్రిపర్గ నిర్ణయం

కలకత్తా, ఆగస్టు 11 (పి.టి ఐ)

మరినలుగురు సభ్యులను చేర్చుకొనడం ద్వారా ప్రభుత్వోద్యోగుల వేతనాల కమిషనును విస్తరింప చేయాలని పశ్చిమబెంగాల్ మంత్రివర్గం నిన్న నిర్ణయించింది.

కమిషన్ పరిశీలనాంశాలలో కూడా కొన్నిమార్పులు చేసినట్లు అధికార ప్రతినిధి ఒకరు చెప్పారు.

భవాని ఆలయంలో ఉత్సవాలు

సికింద్రాబాదు, ఆగస్టు 11

మడ్ ఫార్టులోని గ్రామ భవానిమందిరంలో ఈ నెల 12వ తేదీన అభిషేక యజ్ఞ హోమాదులతో వార్షికోత్సవాలు జరుగుతాయని కార్యదర్శి శ్రీ జి. సింగిలేశ్వరరావు ప్రకటించారు.

కరణ్‌సింగ్‌తో బికనీర్ రాజామంతనాలు

న్యూఢిల్లీ, ఆగస్టు 11

కేంద్రమంత్రి డాక్టర్ కరణ్‌సింగ్‌ను బికనీరు రాజు కర్నీసింగ్ నిన్న కలుసుకొని చర్చలు జరిపారు.

12వ తేదీన ఢిల్లీలో జరగబోయే మాజీ సంస్థానాధీశుల సమావేశానికి ముందుగా భరణాల విషయమై చర్చలు జరపినట్లు సమావేశానంతరం కర్నీసింగ్ పత్రికా విలేకరులకు తెలియజేశారు.

భరణాలను రద్దుచేయాలని, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ సూచించిన దృష్ట్యా వారు గైకొనవలసిన చర్యల విషయమై చర్చలు జరిపేటందుకు ఢిల్లీలో మాజీ సంస్థానాధీశులు సమావేశమవుతున్నారు.

తమంతట తాము భరణాలలో కొంత శాతం తగ్గించుకొనే ప్రతిపాదన ఏమైనా ఉన్నదా? అని అడిగిన ప్రశ్నకు సమాధానంగా అయిదు శాతం తగ్గించుకోటానికి సంస్థానాధీశులు అంగీకరించినట్లయితే, ఒక సంవత్సరం లేదా రెండు సంవత్సరాల తర్వాత ఇంకొక వికాశము తగ్గించుకోవాలని కోరవచ్చును అని డాక్టరు కర్నీసింగ్ అన్నారు.

నేటి కార్యక్రమాలు

ఆదివారం 13-8-1967

హైదరాబాద్-ఎ

405.4 [illegible]
89.42 మీ (3355 కిలోసై)
ఉ: 6.00 నుండి 7-45 వరకు
49.02 మీ (6120 కిలోసై)
ఉ: 8-00 నుండి 9-30 వరకు
42.02 మీ (7140 కిలోసై)
మ: 12-30 నుండి సా: 4-00
62.50 మీ (4800 కిలోసై)
సా: 5-30 నుండి రా: 10-40 వరకు

ఉ: 6-00 వందేమాతరం, మంగళ ధ్వని, కార్యక్రమ వివరణ 6-10 భక్తి రంజని (విజయవాడనుండి కిలే) 6-40 ఆంగ్లములోవార్తలు 6-45 మోక్షముక్తావళి 6-50 వాద్యగోష్ఠి 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (విజయవాడనుండి కిలే) 7-30 అమరవాణి 7-45 సుగమ్ సంగీత్ 8-00 ఆంగ్లములోవార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30సంగీతామృతం జిత్తూర్ సుబ్రహ్మణ్యంపిళ్ళై గాత్ర 9-30 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము. 1-00 రంగవల్లి 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 చిత్రసీమ 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, 2-15 బాల వినోదం 2-20 నాటిక (విజయవాడ నుండి కిలే) 3-00 ప్రసారసమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 విజయవాడవలె 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 ప్రాంతీయ వార్తలు (ఉర్దూ) హైదరాబాద్ కడపటి మాత్రమే) 6-25 ముఖ్య ప్రకటనలు, విరామ సంగీతం 6-30 వ్యాపారాయి విషయాలు 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగుబాట 7-30 సమస్యాపూరణం 7-45నిత్యజీవితము హాస్యరసఘట్టాలు 7-55 విరామ సంగీతం 8-10 విరామ సంగీతం 8-15 ఈమాసపుపాట ఎమ్. చిత్తర జన్ 8-20 చిత్రసీమ 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీనుండి కిలే 9-45 నేతి శ్రీరామ శర్మ: వయొలిన్ 10-30 ఆంగ్లములో వార్తలు 10-35 హిందీలో వార్తలు 10-40 వాతావరణ సూచన జనగణమన, ప్రసార సమాప్తి.

కడప

888.8 మీ (900 కిలోసై)
సా: 5-30 నుండి రా: 10-40 వరకు
శనివారములు మాత్రము
సా: 5-30 నుండి రా: 11-10 వరకు

విశాఖపట్నం

[illegible]
సా: 5-30 నుండి రా: 11-10 వరకు

హైదరాబాద్-బి

283 మీ (1060 కిలోసై)
మ: 2-00చిత్రపథ్ సే 2-10ఉర్దూలో వార్తలు 2-20 సుగం సంగీత్ 2-30 బచ్చోంకేలియే 3-00 ప్రసార సమాప్తి.

8-00 వర్గం కదంబ కార్యక్రమము (హిందీ) 8-30 అలీ అక్బర్ ఖాన్: వయో 9-15 ఉర్దూలో వార్తలు 9-30 ఉర్దూలో కార్యక్రమము 10-00 జనగణమన, ప్రసార సమాప్తి.

విజయవాడ

357.1 మీ (840 కిలోసై)

ఉ: 6-00 వందేమాతరం, సుప్రభాతం, ప్రసార విశేషాలు 6-10 భక్తిరంజని 6-40 ఆంగ్లములో వార్తలు 6-45 మోక్షముక్తావళి 6-50 బజారు ధరలు 6-55 విరామసంగీతం 7-00 తెలుగులో వార్తలు 7-15 సంగీత శిక్షణ (సీనియర్లకు) 7-30 అమరవాణి సంస్కృత కార్యక్రమము (హైదరాబాద్ నుండి కిలే) 7-45 హిందీపాఠము 8-00 ఆంగ్లములో వార్తలు 8-15 హిందీలో వార్తలు 8-30 పొమ్మరిల్లు 9-00 ప్రసార సమాప్తి.

మ: 12-30 కార్మికుల కార్యక్రమము (హైదరాబాద్ నుండి కిలే) రంగవల్లి (హైదరాబాదు నుండి కిలే) 1-30 ఆంగ్లములో వార్తలు 1-40 హిందీలో వార్తలు 1-50 తెలుగులో వార్తలు 2-00 వాతావరణ సూచన, ప్రసార సమాప్తి.

3-10 గణగతి నాటిక 4-00ప్రసార సమాప్తి.

సా: 5-30 స్థానిక ప్రకటనలు 5-35 మంత్రి యుగంధర 6-00 ఆంగ్లములో వార్తలు 6-05 ప్రాంతీయ వార్తలు 6-15 వాద్యబృందము 6-25 ప్రకటింపబడును 6-30 పంట సీమలు 7-00 తెలుగులో వార్తలు 7-15 తెలుగుబాట 7-30 సరసవినోదిని-సమస్యాపూరణం 7-45 మనసంస్కృతీ ప్రవంతి ప్రసంగం 7-50 చిత్రతరంగిణి ఫిల్మ్ సంగీతం, 8-15 మధువన్ హిందీలో కార్యక్రమము 8-30 అల్లం కోటీశ్వరరావు: గోటువాద్యం 9-00 ఆంగ్లములో వార్తలు 9-15 ఢిల్లీనుండి కిలే 9-45 సంగీత కచేరి(హైదరాబాద్ నుండి కిలే) 11-00 ఆంగ్లములో వార్తలు 11-05 జనగణమన, ప్రసారసమాప్తి.

మంచి అవకాశం

పన్నెండు కనీ వినని ప్రదర్శనములు అందరూ చూడదగినది

డాన్సింగ్ నైట్

ఆగస్టు 12 శనివారం

రాత్రి 8 గంటలకు

కాంత ఎంటర్ ప్రైజెస్

ఘటకేశ్వర్

ప్రింటింగ్ మిషన్లు

ఒర్మన్ తయారీ సరికొత్త సెమీ ఆటోమాటిక్ సిలిండర్ ప్రింటింగ్ మిషన్లు 440×594 ఎమ్ ఎమ్ ఒ ఎమ్-1 మోడల్ (17¼"×23 1/2") 500×700 ఎమ్ ఎమ్ ఒ ఎమ్ - 2 మోడల్ (20"×28") వెంటనే మా లైసెన్సు పైన ముద్రాపకులకు అమ్మబడును.

పూర్తి వివరాలకు వ్రాయండి:

సోల్ ఏజంట్లు:

ఇండియా యూరోపా ట్రేడింగ్ కంపెనీ

9. దలాల్ వీధి: పోర్ట్-బాంబే-1

కార్యదర్శి కార్యాలయం

లోకల్ లైబ్రరీ అథారిటీ

జిల్లా: ఆదిలాబాద్

తేదీ. 9-8-1967

ప్రకటన

అసిఫాబాద్ గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఆనుకొని యున్నట్టి, 50'×80' పైకొలతల్యంగల ప్లాటు 19-8-1967 నాడు మధ్యాహ్నం 1-00 గంటకు వేలం వేస్తారు. ప్లాటు దిగువ హద్దులలో వున్నది:

1. ఉత్తరం: లైబ్రరీ బిల్డింగ్‌కు ఉద్దేశించబడిన భూమి.
2. దక్షిణం: ప్రస్తుతం వున్న మున్సిపల్ రోడ్.
3. తూర్పు: అసిఫాబాద్ గ్రామ పంచాయతీ ఆఫీసు.
4. పడమర: పబ్లిక్ రోడ్.

కొనదలచిన వారు పైన పేర్కొన్న తేదీ సమయంలో ప్రదేశంలో జరిగే వేలానికి హాజరై పాటపాడవలసిందిగా కోరుచున్నాము.

ఎస్ ఎ హషామి

కార్యదర్శి

లోకల్ లైబ్రరీ అథారిటీ

ఆదిలాబాద్

ఇండియన్ ఎయర్ లైన్స్ కార్పొరేషన్, బేగంపేట

స్క్రాప్ అమ్మకం

అల్యూమినియం, ఐరన్ స్క్రాప్, ఉపయోగించిన ఇంజన్ ఆయిల్, ఖాళీ పీపాలు, టిన్నులు, వినికిడానివిడిముట్లు, పరికరాలు మరియు ఆఫీసు పాతకాగితాలు కొనడానికి 25-8-1967 మధ్యాహ్నం 3-00 గంటలవరకు అందజేయవలసిందిగా ఇండియన్ ఎయర్ లైన్స్ కార్పొరేషన్ అసిస్టెంట్ స్టోర్స్ కంట్రోలర్ సీల్డు టెండర్లు కోరుచున్నారు. టెండర్ ఫారాలు, సెట్టు ఒక్కంటికి రు. 2/- లు తిరిగి చెల్లించనట్టి ప్రకటనతో పాటు పనిరోజుల్లో ఉదయం 10-00 నుండి 12-00 గంటల మధ్యన అకౌంట్స్ ఆఫీసర్ నుండి పొందవచ్చును.

వస్తువుల తనిఖీకి పైన పేర్కొన్న సమయాలలో అసిస్టెంట్ స్టోర్స్ కంట్రోలర్ కార్యాలయంతో సంప్రదించగలరు.

శుభవార్త

శరీరములో ఏ భాగములో నైనా పేరేదైన ఎన్నాళ్ళ నుండి బాధ పడుతున్నా మొండి వ్యాధుల చికిత్సకు నాడీ ప్రవీణులు డాక్టర్ ఎస్.ఎస్. రావు గారికి తెల్పండి. ప్రతినెల యీ క్రింది పేంటర్లలో క్రమం తప్పకుండా మా డాక్టర్లు బస చేయుదురు. సంప్రదించండి.

1వ తేదీ: కర్నూలు ఉడ్‌ల్యాండ్స్ హోటలు. 13వ తేదీ ఖమ్మంమెట్ మైసూరు కేఫే. 14వ తేదీ నల్లగొండ కృష్ణతేజస్ లాడ్జింగ్. 15వ తేదీ వరంగల్ హోటలు నటరాజ్. 16వ తేదీ కరీంనగర్ సుజాత హోటలు.

గమనిక: తదితర మద్రాసు-మైసూరు స్టేటు ప్రోగ్రాముల కొరకు తమిళ-కన్నడ పత్రికలు చూడండి లేదా మాకు వ్రాయండి కడుపుబ్బిన తల పొప్పి, చర్మవ్యాధులు, పండ్ల వ్యాధులు యింకా అర్థముకాని శరీర మొండి వ్యాధులు నాడీ పరీక్షతో నిర్ణయించి ప్రత్యేక వైద్యము చేయుదురు. సంప్రదించుటకు ఫీజు 5/- రు. మందు ఖరీదు వేరు. పై సెంటర్లలో ఉ॥ 9 గం. నుండి సా॥ 5 గం. వరకు సంప్రదించవచ్చును.

రిజిస్టర్డు మెడికల్ ప్రాక్టీషనర్స్ కావలెను. పై సెంటర్లతో మా డాక్టర్లను కలపండి.

రావూస్ ప్రొడక్ట్స్

H. O. 6-2-961 వైరతాబాద్, హైదరాబాద్-4

చైనాతో హాంగ్‌కాంగ్ సరిహద్దుల మూసివేత

హాంగ్ కాంగ్, ఆగస్టు 11 (రాయిటర్)

చైనా-హాంగ్ కాంగ్ సరిహద్దులలో "మాస్ కామ్‌టో" సరిహద్దు శిబిరంవద్ద గత రాత్రి పరిస్థితి ఉద్రిక్తమై సంఘటనల అనంతరం, ఒకే ఒక్కచోట తప్ప సరిహద్దులను పూర్తిగా మూసివేసినట్లు నేటి ఉదయం అధికారికంగా ప్రకటించారు.

గురువారం అర్థరాత్రి సమయంలో చైనావైపునుండి కొందరు కార్మికులతో కూడిన ఒక ముఠా సరిహద్దును అతిక్రమించి హాంగ్‌కాంగ్ భూభాగంలోని మారుమూల ప్రదేశంలోఉన్న పోలీసు శిబిరంలోకి బలవంతంగా జొరబడి అక్కడ ఉన్న బ్రిటిష్ సైనికులపద్దనుండి ఆయుధాలను లాక్కుపోయారు.

సైనిక, పోలీసు, సివిల్ అధికారులు కొందరిని రాత్రి చాలాసేపు అక్కడ నిర్బంధించి పెట్టారని కూడా ప్రభుత్వ ప్రతినిధి ఒకరు చెప్పారు.

కత్తితోపొడిచి చంపుతామని బెదిరిస్తూ జిల్లా అధికారివద్ద బలవంతముగా ఒక పత్రంపై సంతకం చేయించుకొన్నారని ఆ ప్రతినిధి తెలిపారు.

ఈ సంఘటనలలో రక్తపాతం సంభవించలేదనీ, అతే ఈ తాజా కవ్వింపు చర్య ఫలితంగా, ఒక్క ప్రదేశములో మినహా సరిహద్దులను పూర్తిగా మూసివేసారని ఆ ప్రతినిధి వెల్లడించారు.

కాంటన్‌లో కార్మికులు, రెడ్ గార్డుల ఘర్షణ

చైనా దక్షిణ ప్రాంతములోని కాంటన్ నగరములో దాదాపు పదివేలమంది రెడ్ గార్డులకు, కార్మికులకు మధ్య ఘర్షణల ఫలితంగా వందల సంఖ్యలో జనసమూహం సంభవించినది.

బుధవారం రాత్రి ప్రారంభమైన ఈ ఘర్షణలు నిన్న తెల్లవారుజామువరకు కొనసాగుతూ ఉన్నాయని కాంటన్ నుండి వచ్చిన రైలు ప్రయాణీకులు తెలియచేసారు.

ఈ సంఘర్షణలలో మరణించినవారు, గాయపడినవారు 500 మంది ఉంటారని కాంటన్ రైలుస్టేషన్‌లో గోడలపై అతికించిన పోస్టర్లు పేర్కొంటున్నవని ఒకానొక ప్రయాణీకుడు చెప్పాడు.

తేయాకుపై సుంకం విధించే బిల్లుపై రాజ్యసభ పరిశీలన

న్యూఢిల్లీ ఆగస్టు 10 (యుఎన్ ఐ)

దేశంలో ఉత్పత్తియైన తేయాకుపై లోకు 4 పైసల ఎక్సైజ్ సుంకాన్ని విధించడానికి కేంద్రప్రభుత్వానికి అనుమతినిచ్చే బిల్లును లోక్‌సభ ఆమోదించిన రూపంలో రాజ్యసభ నేడు పరిశీలన పూర్తిచేసి తిప్పపంపినది ప్రస్తుతం దేశంలో వినియోగమయ్యే తేయాకుపై సుంకంలేదు. సుంకాన్ని 8 పైసలమేరకు విధించడానికి ఈ బిల్లు ప్రభుత్వానికి అధికారమిస్తున్నది.

దక్షిణ మధ్యరైల్వే సిబ్బంది సంఘం సమ్మె నోటీసు

హైదరాబాద్, ఆగస్టు 11 (పి.టి ఐ)

వచ్చేనెల 11వ తేదీన లాంచనప్రాయంగా ఒకగంటసేపు సమ్మెచేయనున్నట్టు దక్షిణ మధ్యరైల్వే సిబ్బంది సంఘం రైల్వేఅధికారులకు ఒక నోటీసు ద్వారా తెలియజేసింది.

రైల్వేసిబ్బంది జాతీయసమస్యలు, అదేశాలను పురస్కరించుకొని ఆ సమ్మె నోటీసు ఇవ్వాలని సిబ్బందిసంఘం వర్కింగ్ కమిటీ నిర్ణయించింది.

గజేంద్ర గడ్కర్ కమిషన్ సిఫార్సుల అమలుకు ప్రభుత్వం విముఖంగా ఉండటంపట్ల నిరసనగా సమ్మె జరుపుతున్నట్టు సంఘ సంయుక్త కార్యదర్శి శ్రీ విశ్వనాథశాస్త్రి తెలిపారు. ఒక్క దక్షిణ మధ్యరైల్వేలోనే సుమారు 90 వేలమంది సమ్మెలో పాల్గొంటారని ఆయన చెప్పారు.

ఇంజనులో లోపంవల్ల లండన్ వెళ్ళే విమానం బొంబాయికి తిరిగి రాక

బొంబాయి ఆగస్టు 11 (యు.ఎన్.ఐ)

న్యూఢిల్లీ, జెనీవా, పారిస్‌లమీదుగా లండన్ వెళ్ళవలసిన ఎయిర్ ఇండియా బోయింగ్ విమాన మొకటి నేటి ఉదయం ఇక్కడినుండి బయలుదేరిన కొద్ది సేపటికి ఇంజనులో లోపం ఏర్పడడంవల్ల తిరిగి వెనుకకు రావలసి వచ్చింది.

శాంతాక్రుజ్ విమానాశ్రయంనుండి బయలుదేరిన కొద్ది సేపటికే ఇంజనులో లోపం కనపడింది. దానివల్ల వెనుకకు రాక తప్పని పరిస్థితి ఏర్పడడంతో విమానాశ్రయాధికారులకు పైలట్ కమాండర్ ఆ విషయం చెప్పారు. అగ్నిమాపకదళం రప్పించడంతోసహా విమానాశ్రయాధికారులు సకల సన్నాహాలు చేసారు. అయితే ఎట్టి ప్రమాదానికి గురికాకుండానే ఆ విమానం దిగగలిగింది

ఘెరావ్ నిషేధానికి ప్రత్యేకచర్య అవసరం

శిక్షా స్మృతి చాలునని కేంద్ర మంత్రి వివరణ

న్యూఢిల్లీ ఆగస్టు 11 (పి. టి. ఐ)

మంత్రులు, రాష్ట్రాలు, ఆఫీసర్లు, ఇతర ప్రముఖులపై ఘెరావ్ కు పూనుకున్నవారిపై చర్య తీసుకొనడానికి ప్రస్తుతం ఉన్న శిక్షా స్మృతి చాలునని ఈ ఉద్యమానికి పూనుకున్న వారిపై ఈ శిక్షాస్మృతి క్రింద చర్య తీసుకొనవచ్చు కాబట్టి ఘెరావ్‌ను నిషేధించడానికి ప్రత్యేకమైన చర్యలు తీసుకొనవలసిన అవసరం లేదని కేంద్ర పారిశ్రామిక అభివృద్ధి శాఖామంత్రి శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ చెప్పారు.

ఘెరావ్‌లను నిరోధించడానికి ఈ ఉద్యమానికి కారణమైన పరిస్థితులను నివారించడానికి తీసుకొనవలసిన చర్యలను ప్రభుత్వం పరిశీలిస్తున్నదని బెంగాల్‌లో ఈ విషయంలో పరిస్థితి కొంత మెరుగైనదని రాష్ట్ర ప్రభుత్వంతో సంప్రదింపులు జరుపుతున్నామనీ, శ్రీ అహ్మద్ చెప్పారు.

స్వతంత్రపార్టీ సభ్యుడు శ్రీ డి.యన్ పటోడియా అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ ఫక్రుద్దీన్ అలీఅహ్మద్ నేడు లోక్‌సభలో పై విధంగా చెప్పారు

రిట్రెంచ్‌మెంటుకు వ్యతిరేకంగా ఐక్య సంఘటన

భారతీయ మజ్దూర్ సంఘ్ సంకల్పం

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (పిటిఐ)

రిట్రెంచ్‌మెంటుకు వ్యతిరేకంగా పోరాడే నిమిత్తం అన్ని కార్మిక సంఘాలతోటి సిబ్బంది సంఘాలతోటి కలసి ఐక్య సంఘటనను నిర్మించాలని భారతీయ మజ్దూర్ సంఘ్ సంకల్పించింది

పార్లమెంటు సభ్యుడు, సంఘ ప్రధాన కార్యదర్శి అయిన శ్రీ డి. బి ఠింగడి నిన్న ఆ విషయాన్ని పత్రికా విలేకరుల గోష్ఠిలో తెలిపారు

16వ తేదీన భారత-పాక్ అధికారులచర్చలు

దహగ్రామ్ ప్రాంత పరిస్థితిపై పరిశీలన

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (పి.టి ఐ)

సాయుధులైన పాకిస్తానీయులు ఈ నెల ఒకటవ తేదీన మన భూభాగంలో ప్రవేశించిన సంఘటనపై చర్చ జరపే నిమిత్తం భారత తూర్పు పాకిస్తాన్ డిప్యూటీ హైకమిషనర్లు ఈ నెల 16 వ తేదీన సమావేశం కానున్నట్టు తెలుస్తున్నది.

పాకిస్తాన్‌కు చెందిన దహగ్రామ్‌కు సమీపంలో గల ఆ ప్రాంతంలో మామూలు పరిస్థితినిపునరుద్ధరించడానికి తీసుకొనవలసిన చర్యలను వారు పరిశీలిస్తారు.

ఈ నెల ఒకటవ తేదీన పాకిస్తానీ దుండగులు మన భూభాగంలో అక్రమంగా ప్రవేశించి మన అధికారులపై దాడి చేయగా ఆత్మరక్షణార్థం మన సైనికులు కాల్పులుజరిపారు. ఆ కాల్పులలో ఇద్దరు దుండగులు మరణించారు.

ఆ సంఘటనపై ఇండియా ఈ వరకే ఆక్షేపణ తెలిపింది.

రాష్ట్ర కృషిపట్ల కేంద్రం సంతృప్తి

వి. బి. రాజు ప్రకటన

హైదరాబాద్, ఆగస్టు 11 (పిటిఐ)

లోటు రాష్ట్రాలకు కేటాయించడానికై ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం శాయశక్తులా కృషిచేసి కేంద్రానికి వీలైనంత అధికంగా బియ్యం సరఫరా చేసినదని ప్రధానమంత్రి, కేంద్ర ఆహార శాఖ మంత్రి ఒప్పుకున్నారని రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ వి. బి. రాజు చెప్పారు.

ఢిల్లీలో ప్రధానమంత్రి, కేంద్ర ఆహార శాఖ మంత్రి, ఆహార మంత్రిత్వ శాఖాధికారులు ఆహారధాన్యాల కార్పొరేషన్ అధికారులతో చర్చలు జరిపి శ్రీ వి. బి. రాజు నిన్న ఇక్కడికి తిరిగి వచ్చారు.

కేంద్రానికి గత సంవత్సరం మన రాష్ట్రం నుండి ప్రతినెలా సగటున 40 వేల టన్నుల బియ్యం సరఫరా చేయగా ఈ సంవత్సరం ప్రతినెలా సగటున 30 వేల టన్నుల బియ్యం సరఫరాచేసామని శ్రీ వి.బి. రాజు నిన్న ఇక్కడ పత్రికా విలేకరుల గోష్ఠిలో ప్రకటించారు.

ధాన్య సేకరణ విషయంలో ఆహార ధాన్యాల కార్పొరేషన్‌కు మన రాష్ట్రంలో సంపూర్ణ సహకారం లభిస్తున్నదనీ, రెండవ పంటలో 90 శాతం ధాన్యాన్ని కార్పొరేషన్ వారు సేకరించుకోగలిగారనీ అంతవేసిన తరువాత కూడా ఎక్కువ ధర రాబట్టడానికై బియ్యం సరఫరా చేయకుండా నిల్వచేసుకుంటున్నారని ఆరోపించడం సత్యదూరమేగాక, తమ అవసరాలను పైతం వరలుకొని త్యాగానికి పూనుకున్న ప్రజలను అవమానపర్చడమేగాగలదని శ్రీ రాజు అన్నారు.

వాణిజ్య ప్రతిపదికపై పాకిస్తాన్‌కు రష్యా హెలికాప్టర్ల అమ్మకం

ఆక్షేపణ తెలిపే ఆస్కారం లేదని లోక్‌సభలో చాగ్లా ప్రకటన

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (యు. ఎన్. ఐ. పి టి. ఐ)

సైనికుల తరలింపునకు ఉపయోగించే హెలికాప్టర్లు ఇతర మారణాయుధాలు రష్యానుండి పాకిస్తాన్‌కు సరఫరా అవుతున్నవనే విషయాన్ని సోవియట్ ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్ళామని విదేశాంగమంత్రి శ్రీ చాగ్లా నేడు లోక్ సభలో చెప్పారు.

ఆ హెలికాప్టర్లను నడపడంలో పాకిస్తాన్ వైమానికదళ సిబ్బందికి రష్యాలో శిక్షణ ఇస్తున్నారనే విషయాన్నికూడా మాస్కో దృష్టికి ప్రభుత్వం తీసుకువెళ్ళినట్టు శ్రీ చాగ్లా చెప్పారు.

ఆ విషయంపై సావధాన తీర్మానం వచ్చిన సందర్భంలో సభ్యులు అడిగిన ప్రశ్నలకు సమాధానమిస్తూ ఆయన పై విధంగా చెప్పారు.

హెలికాప్టర్ల అమ్మకంపై రష్యాకు ఆక్షేపణ తెలపాలనే మాచనలను శ్రీ చాగ్లా త్రోసిపుచ్చారు.

సోవియట్ యూనియన్‌కు చెందిన ఒక వాణిజ్యసంస్థ ఆ అమ్మకాలు జరుపుతున్నది. ఇతరదేశాలకు సైనిక పరికరాలను అమ్మడం లేక కానుకరూపంలో ఇవ్వడంపై రష్యావిధించిన ఆంక్షలు అమ్మకాలకు వర్తించవని రాజ్యసభలో ఇటీవలే తాను చెప్పానని శ్రీ చాగ్లా అన్నారు.

ఆ హెలికాప్టర్ల అమ్మకంపట్ల అంతకుముందు ప్రతిపక్షసభ్యులు తీవ్రమైన ఆందోళన ప్రకటించారు.

పాకిస్తాన్‌కు హెలికాప్టర్లను అమ్మడం ఇండియాతో కలసి సైన్యసహకారం ధాలకు అనుగుణమైనవి కావని రష్యాకు తెలుపుతారా అని శ్రీ పి. స్వేల్ (ఇండి) ప్రశ్నించారు. కాశ్మీర్‌లోని వివిధ ప్రాంతాలకు సైనికులను తరలించడానికి, వారికి వలసిన పరికరాలనూ సరఫరా చేయడానికి ఆ హెలికాప్టర్లను ఉపయోగించే ప్రమాదం ఉన్నది. మనదేశంపై దాడి చేయడానికి సాందిగా కాశ్మీర్‌లో పాకిస్తాన్ ఒక రక్షణ శ్రేణిని ఎర్పాటు చేసుకోవచ్చునీ కూడా ఆయన అన్నారు.

సైనికావసరాలకు వాటిని ఉపయోగించుకొనే ప్రమాదం ఉన్నదని శ్రీ చాగ్లా కూడా అంగీకరించారు.

కాశ్మీరును భారత దేశంలో అంతర్భాగంగా గుర్తిస్తున్నట్టు రష్యా ఎప్పుడు కడసారిగా చెప్పినదని శ్రీమతి నీలాలోహియా (కాం) ప్రశ్నించారు.

కాశ్మీరు మన దేశంలో అంతర్భాగంగా గుర్తిస్తున్నట్టు పలు సందర్భాలలో రష్యా చెప్పినదని శ్రీ చాగ్లా సమాధానమిచ్చారు.

సైనికుల తరలింపుతోపాటు బాంబులను తీసుకువెళ్ళడానికి ఉపయోగించే హెలికాప్టర్లు రష్యా నుండి పాకిస్తాన్‌కు సరఫరా అవుతున్నాయి. వాటిని నడపడంలో పాకిస్తాన్ వైమానికదళానికి రష్యాలోనే శిక్షణ ఇస్తున్నారు. అటు వంటప్పుడు వాణిజ్య ఒప్పందంపై అది జరుగుతున్నదా లేక రాజకీయ ప్రముఖులతో కూడిన ఒప్పందంపై జరుగుతున్నదా అనేదేమీటనీ, అసలు అరెంటి ఫలితాల మధ్యకల వ్యత్యాసం ఏమిటనీ శ్రీ డి.ఎన్. పటోడి (స్వ) ప్రశ్నించారు.

ఆపర్యాట్లు ప్రభుత్వస్థాయిలో జరుగుతున్నవిశావు. వాణిజ్య ప్రాతిపదికపై జరిగిన [illegible] విషయాన్ని సోవియట్ ప్రభుత్వదృష్టికి ఎలా తీసుకువెళ్ళాలని శ్రీ చాగ్లా అన్నారు.

ఏదేశానికైనా రష్యా తన హెలికాప్టర్లను అమ్ముకోవచ్చు. అయినప్పటికీ పాకిస్తాన్‌కు అమ్ముతున్నట్టు వచ్చినవార్తలను సోవియట్ ప్రభుత్వదృష్టికి తీసుకువెళ్ళామని శ్రీ పి. వెంకటసుబ్బయ్య ప్రశ్నకు విదేశాంగమంత్రి సమాధానమిచ్చారు.

శ్రీ చాగ్లా సమాధానాలపట్ల శ్రీ వాజపేయి (జ. సం) ప్రభృతులు అసంతృప్తి ప్రకటించారు.

హెలికాప్టర్ల అమ్మకంపై తాను ప్రతిపాదించతలచిన వాయిదా తీర్మానాన్ని పరిశీలనకు స్వీకరించాలని శ్రీ వాజపేయి కోరారు.

అయితే లోక్‌సభ సమావేశాలు రేపటితోటి పూర్తి కానున్నాయని స్పీకర్ చెప్పారు.

కేంద్ర, రాష్ట్రాల మధ్య సంబంధాలలో గవర్నర్లకు ప్రత్యేకపాత్ర ఉండదు

కేంద్ర హోమ్‌మంత్రి చవాన్ స్పష్టీకరణ

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (పి.టి.ఐ)

రాష్ట్రాలు కేంద్రప్రభుత్వం మధ్య సంబంధాల విషయంలో రాజ్యాంగంలో నిర్దేశించిన పద్ధతి మినహా గవర్నర్లు, వహించవలసిన ప్రత్యేకపాత్ర అంటూ ఏమీలేదని కేంద్రహోమ్‌మంత్రి చవాన్ అన్నారు.

నేడు లోక్‌సభలో శ్రీ హెచ్. సి. మాథుర్ అడిగినప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ చవాన్ పై విధంగా చెప్పారు.

గవర్నర్ పదవి ప్రాముఖ్యాన్ని తక్కువ [illegible] అయితే రాజకీయ వ్యవహారాలోనూ పరిపాలనా సంబంధమైన వ్యవహారాలలోనూ మరకు రాజ్యాంగంలో నిర్దేశించిన పద్ధతులను పాటించవలసి యుంటుంది. వివిధ రాష్ట్రాలలో గవర్నర్లు రాష్ట్రపతి ప్రతినిధిగా వ్యవహరిస్తారు. కాని రాజకీయవ్యవహారాలలో పరిపాలనా సంబంధమైన వ్యవహారాలలో మాత్రం కేంద్రం ప్రతినిధిగా వ్యవహరించదు అని శ్రీ చవాన్ స్పష్టీకరించారు.

రాష్ట్రాలు కేంద్రంమధ్య ఏర్పడే వివాదాల పరిష్కారంలో గవర్నర్లను నియోగించుకుంటారా? అని శ్రీ హెచ్. సి. మాథుర్ ప్రశ్నించారు.

గవర్నర్లు, ముఖ్యమంత్రుల మధ్యగల వ్యక్తిగత సంబంధాలపై ఈ విషయం ఆధారపడి ఉంటుందనీ వ్యక్తులను బట్టికూడా ఉంటుందనీ శ్రీ చవాన్ సమాధానమిచ్చారు.

ధర్మతేజ రిట్ పిటిషన్ కొట్టివేత

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (పిటిఐ)

అమెరికా నుండి తమను ఇండియాకు రప్పించకుండా ప్రభుత్వాన్ని ఆదేశించవలసిందిగా కోరుతూ డాక్టర్ ధర్మతేజ ఆయన భార్యతరపున దాఖలు చేసిన రిట్ పిటిషన్లను ఢిల్లీ హైకోర్టు నేడు కొట్టివేసినది.

డాక్టర్ ధర్మతేజ, ఆయన భార్య భోర్జరీ, మోసం, నమ్మక ద్రోహం మొదలైన నేరాలు చేసినట్లు ప్రాథమిక ఆధారాలు ఉన్నట్లు ఢిల్లీ సబ్ డివిజనల్ మేజస్ట్రేట్ శ్రీ ఎన్. ఎల్. కన్నెర ఇచ్చిన ఉత్తర్వులలోగాని, ధర్మతేజ దంపతులను ఇండియాకు రప్పించేటట్లు కేంద్రప్రభుత్వంగైకొంటున్న చర్యలలోగాని న్యాయసంబంధమైన లోపాలేవీ లేవని హైకోర్టు డివిజన్ బెంచి పేర్కొన్నది.

సుప్రీమ్ కోర్టుకు అప్పీలు చేసుకొనడానికై అనుమతించవలసిందిగా డాక్టర్ ధర్మతేజ తరపు న్యాయవాది కోరారు. ఐతే సుప్రీంకోర్టుకు అప్పీలు చేసుకోవడానికి ఇందులో రాజ్యాంగ సంబంధమైన వ్యవహారమేమి లేదనీ ఐనా ముద్దాయిలు కావాలనుకొంటే అప్పీలు చేసుకొనే అవకాశం వారికి ఉన్నదనీ డివిజన్ బెంచి అభిప్రాయం వ్యక్తపరిచారు.

బైఠాయింపు సంకల్పం విరమణకై బెంగాల్ మంత్రులకు చవాన్ విజ్ఞప్తి

న్యూఢిల్లీ ఆగస్టు 11 (పి. టి. ఐ.)

ప్రధాని నివాసగృహం ముందు బైఠాయింపు ప్రారంభించాలన్న సంకల్పాన్ని విరమించుకోవాలని పశ్చిమ బెంగాల్ మంత్రులకు కేంద్ర హోమ్ మంత్రి శ్రీ వై. బి. చవాన్ నేడు విజ్ఞప్తి చేసారు.

పశ్చిమబెంగాల్‌కు అధికంగా గోధుమలు సరఫరా చేయాలని కోరుతూ రాష్ట్రమంత్రులు ఇక్కడ ప్రధాని నివాస గృహంముందు బైఠాయింపు ప్రారంభిస్తారని పత్రికలలో వెలువడిన వార్తపై వ్యాఖ్యానించాలని నేడు రాజ్యసభలో శ్రీ హెచ్. సి. మాథుర్ అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ శ్రీ చవాన్ పై విధంగా విజ్ఞప్తి చేసారు.

తాను ఈ విషయం నేడు పశ్చిమ బెంగాల్ మంత్రులతో చర్చించగలనని శ్రీ చవాన్ ప్రకటించారు.

సితామరిలో ఉద్రిక్తత

ముజఫర్ నగర్, ఆగస్టు 11 (యుఎన్ ఐ)

సితామరిలో మళ్ళీ ఉద్రిక్తత చెలరేగినట్టు తెలిసినది.

నిన్న ఇక్కడ మూడు గంటలపాటు సాగిన దొమ్మీలో 57 మంది గాయపడ్డారు.

కొరమాండల్ ఫెర్టిలైజర్స్ లిమిటెడ్

దిగువ తెల్పిన వ్యవహారాలు చర్చించుటకుగాను 8-9-1967 శుక్రవారం ఉదయం 10-00 గంటలకు, నిజాంబాద్, సరోజినీదేవి రోడ్ లోని 126 నెంబరుగల కంపెనీ రిజిస్టర్డ్ కార్యాలయంలో కంపెనీ సభ్యుల అసాధారణ పర్యవసాన్య సమావేశం జరుగుతుందని ఇందుమూలంగా తెల్పుచున్నాము.

1. పరిశీలించి అవసరమనిపించేయెడల దిగువ తీర్మానాన్ని సాధారణ తీర్మానంగా ఆమోదించుట:

"శ్రీ జేమ్స్ జె. హాఫ్‌మన్ మ.కంపెనీ డైరెక్టరుగా నియమించి యున్నామని తీర్మానించనైనది."

2. పరిశీలించి అవసరమనిపించేయెడల దిగువ తీర్మానాన్ని సవరించిగాని లేదా యథాప్రకారంగా గాని, సాధారణ తీర్మానంగా ఆమోదించుట.

కంపెనీ మరియు ఇండి-ప్యారీ లిమిటెడ్ మధ్యన 6-4-1967 తేదీన కుదుర్చుకొన్న అగ్రిమెంటు. ఈ సమావేశంలో ప్రవేశపెట్టనున్నదానిలోని నిబంధనలు, షరతుల ననుసరించి ఉత్పత్తి ప్రారంభించే తేదీనుండి 5 సంవత్సరాల గడువుకు ఎరువుల అమ్మకానికి ఇండియాలో కంపెనీ ప్రధాన అమ్మకపు ఏజంటుగా పైన పేర్కొన్నవారి నియామకమును కంపెనీ ఆమోదించుటకు తీర్మానించనైనది.

3. పరిశీలించి, అవసరమయ్యేయెడల దిగువ తీర్మానాన్ని సవరించిగాని లేదా యథాప్రకారంగా గాని సాధారణ తీర్మానంగా ఆమోదించుట.

"కంపెనీ మరియు శ్రీ వామన్ సి. హిల్ మధ్యన కుదుర్చుకొన్న డ్రాఫ్ట్ అగ్రిమెంటు సదరు అగ్రిమెంటు నైర్మన్ సంతకానికి సమావేశంలో సమర్పించుచున్నట్టి దానిలో పేర్కొన్న ప్రకారం కంపెనీ మేనేజింగ్ డైరెక్టరుగా శ్రీ హిల్‌కు ముందుగా కోరిన వాటితోసహా వేతనం చెల్లించుటకు ఆమోదించనైనది."

దని ఇందుమూలంగా తీర్మానించనైనది.

డైరెక్టర్ల బోర్డు అనుమతిన

వామన్ సి. హిల్

మేనేజింగ్ డైరెక్టర్

రిజిస్టర్డ్ ఆఫీసు: 126 సరోజినీదేవిరోడ్,

నిజాంబాద్, ఆంధ్రప్రదేశ్ తేదీ: 12-8-1967

నోట్:- (1) కంపెనీ సభ్యుడు సమావేశానికి హాజరై వోటు చేయవచ్చును లేదా తన తరపున ప్రాక్సీని నియమించుకోవచ్చును. అట్టి ప్రాక్సీ కంపెనీ సభ్యుడై వుండనవసరంలేదు.

(2) కంపెనీల 1956 చట్టం 173 సెక్షన్ ప్రకారం, వివరణాత్మకమైన పట్టిక వాటాదార్లకు పంపబడింది.

టెండర్ నోటీస్

మలక్‌పేటలోని సైదాబాద్ రేసింగ్ పాత ప్యాలెస్ నుండి విప్పతీసిన దిగువ తెల్పిన వస్తువుల కొనుటకు సీల్డు టెండర్లు కోరబడుచున్నవి. టెండర్లు నిజాంబాద్, రేస్ క్లబ్ కార్యాలయంలో 25-8-1967 మధ్యాహ్నం 1-30 వరకు తీసుకొని అదేరోజు మధ్యాహ్నం 2-00 గంటలకు తెరుస్తారు.

వరుస సంఖ్య	వస్తువుల పేర్లు	ధరావతు	వస్తువుల తీసుకొని వెళ్లుటకు గడువు	టెండర్ డాక్యుమెంట్ల ఖరీదు	టెండర్ డాక్యుమెంట్ అమ్మకపు గడువు
1.	4"×5. సి.టి. ఫ్రేమ్ మరియు '1 1/4' మందపు పట్టర్లుగలిగియున్న 4'×7' సైజు సి.టి. పానల్డ్ తలుపులు.				
2.	2"×8", 2"×4", 2"×5", 3"×4" మొదలగునట్టి వివిధ శాఖలకు చెందిన, 5' నుండి 6 బోడవు సి. టి. వుడెన్ స్క్రాంట్లింగ్	రు200/- ఒకవారం రు.2/-	అదివారాలు వెలవులుమినహాయించుకొని 16-8-67 నుండి 21-8-67వరకు		

నోట్ (1) పైన తెల్పిన ఖరీదును (వాపసు చేయబడదు) సికింద్రాబాద్ రేసింగ్ క్లబ్ [illegible]

(2) టెండర్లు పంపదలచేవారు, సగటు లేదా క్రాస్ చేసిన చెక్కుద్వారా ధరావతు చెల్లించాలి.

పశు పోషణ కేంద్రము, వరంగల్లు మాయనూరు పోస్టు

పశువుల వేలము నోటీసు

ఇందు మూలముగా తెలియచేయుట ఏమనగా పశుపోషణ కేంద్రము మాయనూరు ఆవరణలో తేదీ 30-8-67 అదివారము నాడు ఉదయం 10-30 గంటలకు 5 ముర్రాజాతి గేదెలు, 6 మాల్వీ ఆవులు, 1 ముర్రాజాతి పడ్డ (5 సం॥ పైన) 1 ముర్రాజాతి మగదూడ (సం॥ పైన), 1 ముర్రాజాతి మగదూడ (సం॥లోపు), 2 ముర్రాజాతి ఆడదూడలు (సం॥ లోపు), 1 మాల్వీ ఎద్దు, 1 ఒంగోలు క్రాసు మగదూడ (సం॥ పైన) బహిరంగముగా వేలము చేయబడును. వేలము వివరములు ఆఫీసు పనిచేయు వేళలలో మూపరింటెండెంటుగారి కార్యాలయంనుండి తెలుసుకొనవచ్చును.

పి. రాజలింగరావు

మూపరింటెండెంటు

పాడి పశువుల అభివృద్ధి కేంద్రము

వరంగల్. మాయనూరు పోస్టు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము

చిట్ టెండర్ నోటీసు

దిగువ కట్టడపు పనులు చేయుటకై రిజిస్టర్డైన కాంట్రాక్టరునుండి ప్రముఖ వహి చిన సంస్థలవద్ద నుండి సీలు చేయబడిన టెండర్లు కోరబడుచున్నవి. టెండరు ప్రతిదానికి నియమింపబడిన తేదీలలో పాః 3 గం॥ వరకు హైదరాబాదు ప్రధానస్థానంగాగల మెడక్ సర్కిల్ ఆర్. & బి. పి. డబ్ల్యు డి సూపరింటెండింగు ఇంజనీరు వారిచే స్వీకరింపబడును అద

అపరూపమైన పది సింహాల హత్య

రాజ్‌కోట్, ఆగస్టు 11 (యు.ఎన్.ఐ)

సౌరాష్ట్రలోని "గిర్" అరణ్యంలో జాతి సింహాలు పదింటిని ఇటీవల ఎవరో చంపివేసినట్టు ఇక్కడికి చేరిన వార్తల వల్ల తెలుస్తున్నది.

ఇటువంటి జాతి సింహాలు ఒక్క "గిర్" అరణ్యంలో తప్పించి సాధారణంగా మరెక్కడా కనిపించవు.

దెవేలియా అనేచోట కొన్ని సింహాలు ఒక గేదెపై బడి చంపాయని గేదె యజమాని కోర్టుకెక్కడై సింహాలను ఎలాగైనా తుదముట్టించాలన్న ఉద్దేశంతో చచ్చి పడున్న గేదెగాయాలపై విషం చల్లాడని చెప్పుకుంటున్నారు. విషం చల్లిన గేదె మాంసాన్ని తిన్న పది సింహాలు మరికొంత సేపటికి చనిపోయాయి.

చనిపోయిన పదిసింహాలలో రెండు సివంగులూ, మూడుపిల్లలు ఉన్నాయి. సివంగులలో ఒక దాని పేరు "మాలా" రెండవదాని పేరు "ఉనఠి" యాత్రికులను ఇవి విశేషంగా ఆకర్షిస్తుంటాయి.

చనిపోయిన సింహాల కళేబరాలను పరీక్షకోసం వెరవాల్ ఆస్పత్రికి పంపించారు.

చనిపోయినసింహాలపై దెబ్బలుగాని మరేవైనా గుర్తులుగాని లేవు. అటవీ శాఖాధికారులు పోలీసులు దర్యాప్తు చేస్తున్నారు.

"గిర్" అనేది వన్యమృగ సంరక్షణ కోసం ప్రత్యేకించిన అరణ్య ప్రాంతం ఈ అరణ్యంలో సింహాలకోసం ప్రత్యేకంగా కొన్ని గుహలు ఉన్నాయి. ఇటీవల అధిక వర్షాలు కురవడంవల్ల గుహలలో పురుగులబాధ ఎక్కువై సింహాలు లోపల ఉండలేక బైటికి వచ్చి తిరుగుతున్నాయి.

సింహాలు తమ పశువులను కబళిస్తున్నవనీ, రాష్ట్ర ప్రభుత్వం పరిహారం చెల్లించాలని కొంత కాలంగా పశువుల కాపరులు కోరుతున్నారు. 'గిర్' అడవిలో సింహాలు వేట నిషిద్ధం సింహాలు, సివంగులు, పిల్లలు మొత్తం 290 వరకు ఉన్నట్టు అంచనా.

18వ తేదీనుండి మంచిర్యాల సిమెంటు ఫ్యాక్టరీ కార్మికులసమ్మె

మంచిర్యాల, ఆగస్టు 11

ఈనెల 18వతేదీలోగా మంచిర్యాల సిమెంటుఫ్యాక్టరీ కార్మికుల కోర్కెలను మేనేజిమెంటు అంగీకరించని పక్షంలో ఆతేదీనుండి సమ్మెచేయాలని కార్మికసంఘం సర్వసభ్య సమావేశంలో నిర్ణయించారు.

సిమెంటు పరిశ్రమ రెండవవేజ్‌బోర్డు సిఫార్సులను ప్రకటించి వెంటనే అమలు చేయాలనీ, కార్మికులకు బోనస్ చెల్లించాలన్న కోర్కెలసాధనకై కార్మికులు సమ్మెకు పూనుకుంటున్నారు.

కళా భవన్‌లో చిత్రకళా ప్రదర్శన

హైదరాబాద్, ఆగస్టు 11

ఆగస్టు 15వ తేదీ నుండి రవీంద్ర భారతి ప్రక్కన ఉన్న కళాభవనంలో చిత్ర కళా ప్రదర్శన జరుగుతుంది. సూర్యప్రకాశ్, ఊర్మిళాషా, లక్ష్మా గౌడ్, గౌరీశంకర్, దేవరాజ్ చిత్రించిన 24 చిత్రాలు ఈ ప్రదర్శనలో ఉంటాయి. ఈ ప్రదర్శన ఆగస్టు 15 వ తేదీ నుండి 21 వ తేదీ వరకు సాయంత్రము 4 నుండి 8 గంటల వరకు జరుగుతుంది.

చిన్నకోడూరు హైస్కూల్ విద్యార్థిసంఘ ఎన్నికలు

చిన్నకోడూరు, ఆగస్టు 11

సిద్దిపేట తాలూకాలోని చిన్నకోడూరు జిల్లాపరిషత్తు ఉన్నతపాఠశాల విద్యార్థిసంఘం ఎన్నికలు. పాఠశాల ఎన్నికల అధికారి శ్రీ బి. రాజమోహన్‌రావు ఆధ్వర్యంలో జరిగినవి ఈ క్రిందివారు ఎన్నికైనారు.

అధ్యక్షుడు: ఎం. లింగమూర్తి, కార్యదర్శి: సి. రాజారెడ్డి, క్రీడా కార్యదర్శి: టి. అదిరెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి: బి. ప్రతాపరెడ్డి.

స్వాతంత్ర్య దిన వార్షికోత్సవ కార్యక్రమం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

భారత స్వాతంత్ర్య వార్షికోత్సవాలను పురస్కరించుకొని ఈ నెల 15 సంగళవారంనాడు ఎర్రకోట బురుజు మీద, జాతీయ త్రివర్ణ పతాకాన్ని, ప్రధానమంత్రి శ్రీమతి ఇందిరాగాంధీ ఆవిష్కరిస్తారు.

మూడురకాల సాయుధ దళాలనుంచీ, ఢిల్లీ పోలీసు దళం నుంచీ ఎన్నిక చేసిన 200 మంది, గౌరవ వందనం సమర్పిస్తారు. వీరుకాక, ఈ పతాకావిష్కరణోత్సవంలో, జాతీయ విద్యార్థినీ, విద్యార్థ సైనికులు 3,500 మంది, పాఠశాలల విద్యార్థినీ, విద్యార్థులు 1,500 మంది పాల్గొన్నారు.

ఆవేళ ఉదయం 7-00 గంటలు కాగానే, గౌరవ వందనం సమర్పించవలసిన సాయుధ బలాలవారినీ, పోలీసులనూ, వారికి ఉద్దేశించిన స్థానంలో వరుసలుతీరి నిలబడ వలసిందిగా హెచ్చరిక చేస్తూ సన్నెనుడుగురు, ఎర్రకోట లాహోర్ ద్వారం మీదుగా ఉన్న బురుజు పైన నిలబడి తూర్యవాదం గావిస్తారు. వెంటనే పతాకి దళానికి, నౌకా, వైమానిక దళాలకూ, ఢిల్లీ పోలీస్ దళానికి చెందిన యాభయ్యైదుగురు, నౌకాదళానికి చెందిన కమాండర్ జార్జి డిగామా నాయకత్వాన, కోట ప్రాకారానికి ఆనుకుని ఉన్న పచ్చిక మైదానంలోకి నడిచి వెళతారు. కొద్ది నిమిషాల తర్వాత, రాజఘాట్ నుంచి అంతకుముందే సందర్శించిన ప్రధాన మంత్రి, అక్కడకు చేరుకుంటారు. రక్షణ మంత్రి, ఢిల్లీ మేయరూ, ఢిల్లీప్రాంతపు సైనిక దళాధిపతీ, ఆమెకు స్వాగతమిస్తారు. ప్రధాని వందన స్వీకార వేదిక వద్దకు వెళ్ళగానే, గౌరవవందనం అందుకుంటారు. అక్కడినించి, కోట బురుజు పైకి ఎక్కి వెళతారు.

సరిగా ఉదయం 7-30కు శ్రీమతి ఇందిరాగాంధీ, జాతీయ త్రివర్ణ పతాకాన్ని ఆవిష్కరిస్తారు వైమానిక దళానికి చెందిన బాండ్ బృందంవారు, జాతీయ గీతాన్ని మేళవిస్తారు. స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంలో, జాతీయ పతాకానికి గౌరవసూచకంగా ముప్ఫయొక్క సార్లు తుపాకులు పేలుస్తారు. అప్పుడు, ప్రధాన మంత్రి, దేశ ప్రజల నుద్దేశించి ప్రసంగిస్తారు. 500 వందల మంది విద్యార్థినులూ, ఆకాశవాణి కళాకారులూ కలిసి జాతీయ గీతాన్ని ఆలపించడంతో, అక్కడ కార్యక్రమం సమాప్తమవుతుంది.

వాణిజ్యభూమి

వ్యవసాయరంగం అభివృద్ధికి బ్యాంకుల సహాయం

రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ శ్రీ ఝా సూచన

బొంబాయి, ఆగస్టు 11 (పి.టి.ఐ)

వ్యవసాయ రంగంలో ఉత్పత్తి అభివృద్ధికి, వాటి వ్యాపారానికి వాణిజ్య బ్యాంకులు అధికంగా ఆర్థిక సహాయం చేయాలని రిజర్వు బ్యాంక్ గవర్నర్ శ్రీ ఎల్. కె. ఝా నేడు సూచించారు. ఇందునిమిత్తం భూమి తనఖాబ్యాంకుల డిబెంచర్లలో వాణిజ్య బ్యాంకులు ఎక్కువ ఆసక్తిని చూపాలనికూడా ఆయన అన్నారు. ఈ విషయంలో ఇంతవరకు ఈ బ్యాంకులు చేస్తున్న సహాయం చాలా నిరాశాజనకంగా ఉందని శ్రీ ఝా అన్నారు.

స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, దాని అనుబంధ బ్యాంకులు మినహా ఇతర షెడ్యూల్డు బ్యాంకులకు వ్రాసినలేఖలో శ్రీ ఝా పై విషయాలను సూచించారు.

1965-66 సంవత్సరంలో కంటె 1966-67లో పెట్టుబడులు హెచ్చు స్థాయిలో ఉన్నప్పటికీ ప్రకటించబడిన మొత్తం డిబెంచర్ల విలువలో 7 శాతానికి తక్కువగా ఉందని ఆయన తెలియచేశారు.

హైదరాబాదు స్టాక్ మార్కెట్

హైదరాబాదు, ఆగస్టు 11

పజీర్ సుల్తాన్, ఆస్బెస్టాస్ సిమెంట్స్ వాటాల తగ్గుదల

హైదరాబాద్ స్టాక్ మార్కెట్‌లో ఈ వారాంతపు వ్యాపారం నేడు రెండు ప్రముఖ కంపెనీల వాటాలలో చాలా చురుకుగా సాగింది. పజీర్ సుల్తాన్ కంపెనీ వాటాల ధర ఒక్క వారిగా 3-00 తగ్గి 20-50 వద్ద ముగియగా ఆస్బెస్టాస్ సిమెంట్స్ వాటాల ధర క్రిందటి ధర 30-00 నుండి 28-00 కి (ఎక్స్ డివిడెండ్) తగ్గింది.

(ముగింపు ధర ఆగస్టు 11)

అడ్డినరి వాటాల జాబితా:

టెక్ స్టయిల్స్: ఆజమ్ జాహి 40-00; డి. బి. ఆర్ 60-00; ఎమ్.ఎస్.కె. 1-00; సిరిసిల్క్ 7-12; ఉస్మాన్ షాహి 25-00; సూర్యలక్ష్మి 10-00; ఎమ్మిగనూరు స్పిన్నింగ్ 50-00; పక్షిగన్ టెక్ స్టయిల్స్ 100-00; తెలంగాణా స్పిన్నింగ్ 10-00; విజయా స్పిన్నింగ్ 10-00; ఆంధ్రా కాటన్ 100-00; మదనపల్లి స్పిన్నింగ్ 25-00.

కెమికల్స్:- కెమికల్ అండ్ ఫార్మ్ స్యూటికల్స్ 10-50; కెమికల్ ఫెర్టిలైజర్స్ 6-37; బయో కెమికల్ అండ్ సింథెటిక్స్ 3-10; కోరమాండల్ ఫెర్టిలైజర్స్ 9-12; హిందుస్తాన్ పోలిమర్స్ 100-00.

పేపర్స్:- సిర్పూర్ పేపర్ 11-25; ఆంధ్రప్రదేశ్ పేపర్ 100-00.

సుగర్స్:- నిజామ్ 39-66.

ఇంజనీరింగ్స్:- ఆల్విన్ మెటల్స్ 11-25. మోడ్రన్ ఇండియా 10-00. ఆంధ్రా ఫౌండ్రి 10-00.

మిశ్రమజాబితా:- సింగరేణికాలరీస్ 8-40; పజీర్ సుల్తాన్ 20-50; తుంగభద్రా ఇండస్ట్రీస్ 13-08; హైదరాబాదు రోలర్ ఫ్లోర్ 5-75. ఆస్బెస్టాస్ సిమెంట్స్ 28-00. ఇండియన్ డెటా నేటర్స్ 108-63. ఆటోఫిన్ లిమిటెడ్ 45-00; ఉషా లిఫిజిరేషన్ 10-00; ఉషాఫ్లోర్ 10-00.

గవర్నమెంట్ సెక్యూరిటీలు:-

ఆంధ్రప్రదేశ్ రుణం 4 3/4 శాతం (1976) 88-00. 4 1/2 శాతం (1974) 83-00. 4 1/4 శాతం (1970) 90-00 (1971) 88-00. 4 శాతం (1967) 95-00. (1968) 94-00. (1969) 92-00. (1971) 86-00. 5 1/2 శాతం (1977) 93-00. (1978) 92-00. హైదరాబాదు స్టేట్ రుణాలు 4 శాతం (1967) 97-00. (1968) 97-00.

విద్యుచ్ఛక్తి బాండ్లు:-

ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విద్యుచ్ఛక్తి బాండ్లు 4 1/2 శాతం (1970) 93-00 4 3/4 శాతం (1975) 94-00. 5 శాతం (1976) 88-00 6 3/4 శాతం (1977) 89-00. (1978)

డిబెంచర్లు:- ముంగళ్ళరావు ఇండస్ట్రీస్ 7 శాతం (1974) 900-00.

స్టేట్స్‌లు:- ఎస్. ఎస్. ధర్మల్ 6 శాతం 210-00, 6 శాతం 220-00.

ప్రిఫరెన్స్ వాటాల జాబితా:-

టెక్ స్టయిల్స్ 6 శాతం 125-00. ఎమ్మిగనూరు స్పిన్నింగ్ 9.5 శాతం 100-00 సూర్యలక్ష్మి కాటన్ 9.5 శాతం 10-00. తెలంగాణా స్పిన్నింగ్ 9.3 శాతం 100-00 పక్షిగన్ టెక్ స్టయిల్స్ 9.5 శాతం 100-00. ఆంధ్రా కాటన్ 9.5 శాతం 100-00 మదనపల్లి స్పిన్నింగ్ 9.5 శాతం 60-00. నిజామ్ షుగర్ 6 శాతం 15-25. నిజామ్ షుగర్ 4 శాతం 13-25. సిర్పూర్ పేపర్ 6 శాతం 60-00. ఆంధ్రప్రదేశ్ పేపర్ 9.5 శాతం 10-00. పజీర్ సుల్తాన్ 7 శాతం 76-00. సర్కార్ సిమెంట్స్ 9.3 శాతం 92-50. ఆంధ్రా ఫౌండ్రి 9.5 శాతం 100-00. ఆల్విన్ 10

సగర మార్కెట్

హైదరాబాదు, ఆగస్టు 11

రెడీధరలు:-

ఆముదాలు 131-00
ఆముదం 29-00
వేరుసెనగ 140-00
వేరుసెనగ నూనె 85-50
వేరుసెనగపిట్టు 40-50

యూనిట్ ధర

బొంబాయి, ఆగస్టు 11

రేపటిరోజున యూనిట్ ట్రస్ట్ ఆఫ్ ఇండియా యూనిట్ అమ్మకపు ధర 10-05 తిరిగి కొనుగోలు ధర 10-00.

నూనె గింజల ధరలు

బొంబాయి, ఆగస్టు 11

బొంబాయి నూనెగింజల మార్కెటులో ధోరణి నేడు మిశ్రమంగా సాగింది. వేరుసెనగ, వేరుసెనగ నూనె ధరలలోతగ్గుదలఆముదాలు(హాయిదా) ధరలో తగ్గుదలకు దోహదమిచ్చింది. మొత్తంమీద ఆముదాలలో 5 వేల బ్యాండిల వ్యాపారం జరిగింది.

ఆముదాలు (సెప్టెంబరు) ప్రారంభ ధర 137-25 గరిష్టధర 137-37కనీస ధర 136-50 ముగింపుధర 136-62.

వేరుసెనగ రెడీ 82-00
వేరుసెనగ నూనె రెడీ 85-50

గృహనిర్మాణ పథకానికి కేంద్ర ప్రభుత్వ సహాయం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

ప్రభుత్వ సహాయంతో నిర్వహించబడే పారిశ్రామిక గృహనిర్మాణ పథకం కింద ఈ దేడుడు మార్చి 31 వ తేదీ వరకు 1 లక్ష 58 వేల 634 గృహాలు నిర్మించబడినాయని కేంద్ర నిర్మాణాలు పనులు, సరఫరాశాఖ ఉపమంత్రి శ్రీ అక్బర్ సింగ్, తెలియచేశారు.

ఈ పథకం కింద గృహాల నిర్మాణానికై కేంద్ర ప్రభుత్వ సహాయంగా మొత్తం 59 కోట్ల 57 లక్షల రూపాయలు అభివృద్ధిచేస్తారు.

ఆంధ్రప్రదేశ్‌లో మొత్తం 4.943 గృహాలు నిర్మించబడినాయి. ఈ పథకం కింద గృహాలు నిర్మించటానికై 1 కోటి 76 లక్షల 81 వేల రూపాయలు కేంద్ర ప్రభుత్వ సహాయంగా ఈ రాష్ట్రానికి అందజేసింది.

అవిసెలు రెడీ 92-50
అవిసెనూనె రెడీ 41-00

బొంబాయి మార్కెట్

శుక్రవారం, 11-8-1967

వెండిరెడి	377-00
లవంగాలు	300-00
మిరియాలు	188-00
పొదరసము	7250-00
పుదీన	89-00
కర్పూరం	27-00
కొబ్బరినూనె	50-75
నూనెగింజలు రెడీ	
వేరుసెనగ పెద్దది	82-00
నిజాం	83-00
కోరమాండల్ రెడి	88-00
వేరుసెనగ నూనె	85-50
అవిసె చిన్నవి	88-00
అవిసె పెద్దవి రెడి	92-50
అవిసెనూనె రెడి	41-00
ఆముదాలు (మద్రాస్)	67-00
ఆముదాలు పెద్దవి	66-00
ఆముదం మొదటి	32-00
ఆముదం రెండవ	27-75

వేర్పాటుబయాఫ్రాపై నైజీరియా యుద్ధం

లాగోస్, ఆగస్టు 11 (ఎ.ఎఫ్.ఎస్)

వేర్పాటు రాష్ట్రమైన బయాఫ్రాపై సంపూర్ణ యుద్ధాన్ని ప్రకటిస్తూ నైజీరియా ఫెడరల్ ప్రభుత్వం నేడు ఉత్తర్వు జారీ చేసింది.

రాజ్యాధిపతి మేజర్ జనరల్ యాకుబు గోవోన్ సాయుధ దళాలకు, నౌకా, వైమానిక దళాలకు జారీ చేసిన ఆదేశాలలో ఎట్టి పరిస్థితులలోనైనా నైజీరియా ప్రాంతీయ సమైక్యతను కాపాడాలని కోరారు.

చైనాలోని మంగోలియా దౌత్యోద్యోగికి దేశ బహిష్కారం

హాంగ్ కాంగ్, ఆగస్టు 11 (రాయిటర్)

మావో సేటుంగ్‌ను అనుమానించినందుకుగాను మంగోలియా రాయబార కార్యాలయం సభ్యుడు ఒకరిని చైనా నేడు దేశంనుండి బహిష్కరించినది.

వ్యవసాయ పరపతి సంస్థల ఏర్పాటుకు సమూనా పథకం

న్యూఢిల్లీ, ఆగస్టు 11

వ్యవసాయ పరపతి సంస్థలను ఏర్పాటు చేసేందుకై సమూనా పథకాన్నొకదాన్ని తయారు చేసేందుకుగాను భారత ప్రభుత్వం కార్యాచరణ బృందాన్నొకదాన్ని ఏర్పాటుచేసింది.

అస్సాం, బీహార్, ఒరిస్సా, రాజస్థాన్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాలలోనూ, కేంద్రపాలిత ప్రాంతాలైన త్రిపుర, మణిపూర్ లలోనూ వ్యవసాయ పరపతి సంఘాలను త్వరలో ఏర్పాటు చేయనున్నారు. వ్యవసాయోత్పత్తులకుగాను కొద్దిశాలపు ఋణాలను సమకూర్చటానికి ఈ సంస్థలను ఏర్పాటు చేస్తున్నారు.

ఆంధ్రప్రదేశ్ నాట్యసంఘం

హైదరాబాద్ జోనల్ కమిటీ పక్షాన నాట్యవిద్యాలయ రిహార్సల్ హాలులో

"నిజం"

రచన: శ్రీ రావికొండ విశ్వనాథశాస్త్రి. దర్శకత్వం: శ్రీ ఎ.ఆర్.కృష్ణ

నటీనటులు:

శ్రీయుతులు పాతూరి శ్రీరామశాస్త్రి, పోతుకూచి, సోమేశ్వరరావు, చంద్రశేఖరరావు, రవీంద్రరెడ్డి, పాండురంగారావు, ఎర్మియా, రాంగోపాల్ బి.ఆర్.శర్మ, చైతన్యులు, సాయిబాబా ప్రభాకర్ మరియు కుమారిలక్ష్మి మొ॥

ఎనిమిదవ వెలవారి కార్యక్రమం "రవీంద్రభారతి"లో

ఆదివారం, ఆగస్టు 13వ తేదీ సా॥ 6.30 గంటలకు

టికెట్లు: రు. 3, 2, 1, 0-50 ఫోను: 34066

(KUCHI)

3 జి.జి.సి. తయారుచేసిన ఉత్తమోత్తమమైన రేడియోలు మీ రేడియో షాపులో ఇప్పుడు కలవు!

BC 6156 5 వాల్వులు, 3 బ్యాండ్లు, 5" లౌడ్ స్పీకరు, స్లోమోషన్ ట్యూనింగ్ గమనం: ఫెరైట్ ఏరియల్: సింగిల్ కనక్షను: అందమైన మౌల్డెడ్ కేబినెట్. ఎసి./డిసి. ధర: రూ. 278 ఎసి. ధర. రూ. 290

BC 507 3 బ్యాండ్లు, 8 ట్రాన్సిస్టర్ పోర్టబుల్. తక్కువ బ్యాటరీ ఖర్చు—ఎక్కువ విద్యుద్వాహకము—చక్కని సిగ్నల్/నాయిస్ శబ్దం—హెచ్చు—తగ్గులకు టోన్ కంట్రోల్. ధర. రూ. 395

BC 5356 (ఎ.సి. 200-250 V) 6 వాల్వులు—3 బేండ్లు—పెద్దదైన హెచ్చు శక్తివంతమైన ఎలిప్టికల్ లౌడ్ స్పీకర్. అందమైన వాల్‌నట్ వీనీర్ కేబినెట్. ధర రూ. 415

GEC

అతి చక్కని రేడియోలు

ది జనరల్ ఎలెక్ట్రిక్ కంపెనీ ఆఫ్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్

డీలర్స్: సికిందరాబాద్: నవభారత్ ట్రేడర్స్, 118, సరోజినీదేవి రోడ్. బి. శంకర్ లాల్ అండ్ కంపెనీ, 110 బుగ్గారెడ్డిరోడ్, విజయ్ ఎలక్ట్రికల్స్, రాష్ట్రపతిరోడ్, కర్నాటక్ మ్యూజిక్ హౌస్, రాష్ట్రపతిరోడ్.

హైదరాబాద్: నిజాంరేడియో ఎలక్ట్రిక్ సర్వీస్, ఆదికరోడ్: సి. మ్యూజిక్ సెంటర్, అబిడ్స్: నవభారత్ ట్రేడర్స్, అబిడ్స్: రత్నాంజర్డ్ హైదరాబాద్ రేడియో సెంటర్, సుల్తాన్ బజార్, ఇ.లోకి, ఆదికరోడ్: మ్యూజిక్ మార్ట్, [illegible] జాహి మార్కెట్ ఎదుట, సుభాష్ ఎలక్ట్రికల్స్, పజీర్ బాగ్.

ఆంధ్రప్రదేశ్: రహీంజోన్, మెయిన్ రోడ్, కరీంనగర్: [illegible] రేడియోహౌస్, [illegible], ఆదోని, విజయవాడ పట్టణ: [illegible], నుండిబజార్, [illegible]: [illegible], [illegible], మెయిన్ రోడ్, గుంటూరు-1: [illegible] ఇండస్ట్రియల్ ఎంటర్ ప్రైజెస్, [illegible] విజయవాడ-1, [illegible] కాకినాడ: [illegible] యూనివర్సల్ స్టోర్స్, మెయిన్ రోడ్, [illegible], [illegible], కర్నూలు, [illegible] రేడియో, [illegible], మెయిన్ బజార్, [illegible], [illegible], మెయిన్ రోడ్, రాజమండ్రి లక్ష్మీ ఎలక్ట్రికల్స్, అనంతపురం; [illegible] మెయిన్ బజార్, [illegible] గూడ, మహబూబ్ రేడియో ఆర్కేడ్: కృష్ణ అండ్ కంపెనీ, [illegible] రోడ్, నెల్లూరు: శ్రీ వెంకటేశ్వర అండ్ కంపెనీ, మెయిన్ రోడ్ విశాఖపట్నం-1: సిటీ ఎంపైరీ హౌస్ కంపెనీ, రైల్ స్టేషన్ రోడ్ శ్రీనివాస్ రేడియో హౌస్, [illegible], జమ్మంగి: శ్రీనివాస్ రేడియోహౌస్ కె. పి. రామాయణ్ రోడ్, వరంగల్; రేడియోహౌస్ గాంధీ పార్కు ఎదుట, రోహిణి; నవభారత్ ఎలక్ట్రికల్స్, హిందూపూర్, శ్రీకృష్ణాపైర్ తప్ప పజన్సీస్, కడప; శ్రీరామా ఎలక్ట్రికల్ స్టోర్స్, మంచిర్యాల.

GEC/ 274

"కొంచెం జాగ్రత్తగా వుంటే నా టైరులు అదనపు మైలేజీని ఇస్తాయి అదే టివియస్ రిట్రెడులలో మీరు పొందగలిగేది"





రాజధాని నగరంలో వెలుగని వీధి లైట్లు

అధికారుల నిర్లక్ష్యంపై కార్పొరేటర్ల విమర్శ

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 11

రోడ్ల మీద లైట్లు లేకపోవడం, ఉన్నా అవి వెలుగకుండా రోడ్లన్నీ చీకటిమయంగా ఉండడం, నిర్వహణలో అధికారులు నిర్లక్ష్యం వహించి అవకతవకలు చేయడంపై హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ సర్వసభ్య సమావేశంలో సభ్యులు నేడు నిశితంగా విమర్శించారు.

వీధులలో దీపాలు వెలుగక పోవడం వల్ల దొంగతనాలు ఎక్కువై పోయాయని కార్పొరేటర్లు అదే పనిగా ఫిర్యాదులు చేయగా విద్యుచ్ఛక్తి బోర్డు చైర్మన్ దృష్టికి ఈ విషయం తీసుకు వెళ్తానని మేయర్ (శ్రీ) అక్బర్ అలీ ఖాన్ హామీ ఇచ్చారు.

కమిషనర్ (శ్రీ) గిరిధరరాజ్ సక్సేనా కూడా బోర్డు చైర్మన్‌కు ఈ విషయం గురించి వ్యాస్తారని చెయర్ చెప్పారు.

(శ్రీ) వి. వీరాస్వామి (కాం) వీధులలోదీపాలు వెలుగకుండలేదనిఅనేకసార్లు అధికారులకు తెలియజేసినా ఫలితం లేకపోయిందన్నారు.

(శ్రీ) రామచంద్రయ్య (కాం)కూడా ఆరోపణలే చెప్పారు.

(శ్రీ) ఎం. సాంబమూర్తి (సం.సోషా) వీధి దీపాలు వెలిగించే బాధ్యత కార్పొరేషన్‌కే ఉండాలన్న తన పూర్వఅభ్యర్థన సమర్థనకుద్ఘాటించారు. 50 లక్షలు పెట్టు బడి పెట్టి నట్లయితే ఈపథకాన్ని కార్పొరేషన్ సులభంగా చేపట్టవచ్చునన్నారు.

ఇప్పుడున్న పరిస్థితిలో దీపాలు వెలుగకపోతే కార్పొరేషన్ ఎవ్వరినీ ఏమీ అనలేని స్థితిలో ఉన్నదని ఆయన అన్నారు.

(శ్రీ) దేవేంద్రపూరి గోస్వామి (సం. సో. పా.) నగరంలోని కొన్ని ప్రాంతాలు చీకట్లో మగ్గుతుంటే కార్పొరేషన్ మౌనం వహించి కూర్చోవడానికి వీలే దన్నారు. దీపాలు సరిగా వెలుగుతున్నాయా లేదా చూడవలసిన బాధ్యత కార్పొరేషన్ మీద ఉన్నదని ఆయన అన్నారు.

(శ్రీ) ఇ. వి. పద్మనాభం (ఇండి) పార్టీ సర్కస్లవల్ల వీధులు చల్లపోతున్నాయన్నారు.

సుల్తాన్ సలాహుద్దీన్ ఒవైసీ అబ్దుల్ వహీద్ (మజ్లిస్) కొన్ని వీధులలో నెలల తరబడిగా దీపాలు ఉండడం లేదన్నారు.

(శ్రీ) ముత్యమయ్య (కాం) కూడా ఇదే ఫిర్యాదు చేశారు.

వీధిదీపాలపై చర్చ జరుగడానికి ముందు ప్రశ్నోత్తరాల అడ్‌హాక్ కమిటీలలోని ఖాళీస్థానాలకు సభ్యులను ఎన్నుకునే పద్ధతిపై వాదోపవాదాలు జరిగాయి.

నిబంధనలపై కాంగ్రెస్, ప్రతిపక్షాలకు పరస్పర విరుద్ధమైన వ్యాఖ్యానాలు చేసిన తర్వాత మేయర్ తన రూలింగ్‌ను వాయిదాపేశారు.

ఎన్నిక నిర్ణీత సమయానికి అంగీకారై 27 నాటికి జరుగలేదు కాబట్టి ప్రస్తుత ఎజండాలో ఈ అంశాన్ని పరిశీలనకు తీసుకోవడానికి వీలేదని (శ్రీ) సాంబమూర్తి పట్టుబట్టారు. కొత్తగా మేనన్ను ఆహ్వానించాలని ఆయన అన్నారు.

(శ్రీ) రాంరావు డోకే (శ్రీ) టి. గోవిందసింగ్ (కాం) కూడా ఎన్నికలు జరుగడానికి వీలేదన్నారు

(శ్రీ) బి. ఎం. రాజ్. (శ్రీ) బి వీరస్వామి. (శ్రీ) ఇ. యాదవరావు, (కాం) ఎన్నికలు జరుగడమనేది ఎప్పుడూ కొనసాగుతూ ఉండే వ్యవహారం కాబట్టి ఇప్పుడు ఎన్నికలు జరుపడమంటే నిబంధనలను ఉల్లంఘించినట్టు కాదన్నారు.

మహబూబ్‌నగర్ జిల్లా పరిషత్ స్థాయీ సంఘాల ఎన్నికలు

మహబూబ్‌నగర్, ఆగస్టు 11

ఈనెల 7వతేదీన ఇక్కడ (శ్రీ) కొండారెడ్డి అధ్యక్షతన, మహబూబ్‌నగర్ జిల్లాపరిషత్ సర్వసభ్య సమావేశం జరిగినది.

రైతుశ్రేయోశాఖ మంత్రి మహమ్మద్ ఇబ్రాహీమ్‌అలీ అన్వారీ జిల్లా అధికారులు ఈసమావేశంలో పాల్గొన్నారు.

శాసన సభ్యులు (శ్రీ) యనుబులు డి. గోపాలరెడ్డి, టి. చంద్రశేఖరరెడ్డి కల్వకుర్తి పంచాయతీసమితి అధ్యక్షుడు (శ్రీ) యల్. పాండురంగారెడ్డి జిల్లాపరిషత్ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసారు.

ఆ తరువాత జిల్లాపరిషత్ స్థాయీ సంఘాలకు ఎన్నికలు జరిగినవి.

లోక్ సభ సభ్యులు రామారామేశ్వరరావు ద్వితీయస్థాయీ సంఘసభ్యులుగా ఎన్నికైనారు. కల్వకుర్తి సమితి అధ్యక్షుడు (శ్రీ) యల్. పాండురంగారెడ్డి, బిజ్జెపల్లి సమితి అధ్యక్షుడు (శ్రీ) టి. కొండయ్యగార్లు తృతీయస్థాయీసంఘ సభ్యులుగా ఎన్నికైనారు.

శాసనమండలి సభ్యులు (శ్రీ) యం. అనందం, (శ్రీ) మతి అనసూయగార్లు చతుర్థ స్థాయీసంఘం సభ్యులుగా ఎన్నికైనారు. లోక్ సభ సభ్యులు (శ్రీ) జె బి ముత్యాలరావు, (శ్రీ) రామకృష్ణారెడ్డి పంచమస్థాయీ సంఘం సభ్యులుగా ఎన్నికైనారు.

ఆగస్టు 15న నగరంలో మాంసం దుకాణాలు మూసివేత

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 11

స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంలో ఈనెల 15వ తేదీన నగర మునిసిపల్ కార్పొరేషన్ పరిధులలోని జంతువధశాలలు మాంసం దుకాణాలను మూసివేయడం జరుగుతుంది. ఈ విషయంలో సహకార సహకారములను అందచేయవలసిందని మున్సిపల్ కార్పొరేషన్ పౌరులను మండిదార్లను కోరింది.

ధర్మమడుగులో పోలీసు కాల్పులు

నెల్లూరు, ఆగస్టు 11 (పి.టి.ఐ)

నెల్లూరుజిల్లా కోవూరు తాలూకాలోని ధర్మమడుగు గ్రామంలో భూమర్షణకు దిగినవారపాయి కార్మికులు భూకామందులను చెదరగొట్టడానికి పోలీసులు కాల్పులు జరిపగా ముగ్గురు గాయపడ్డారు.

జాతీయ రక్షణ కళాశాలలో అభ్యర్థుల ఎంపిక

న్యూఢిల్లీ, ఆగస్టు 11

1968 జనవరినెల రెండవ హారంలో ప్రారంభం కానున్న రక్షణ కళాశాలా శిక్షణ తరగతులలో చేర్చుకొనే నిమిత్తం భారత వైమానిక దళానికి చెందిన 9 మంది సినియరు ఆఫీసర్లను ఎన్నిక చేశారు ఈ తొమ్మిదిమందిలో ఒకరు ఎయిర్ కమెడోర్ ఎస్. జి. దస్తూర్ ప్రిటన్‌లోని ఇంపీరియల్ రక్షణ కళాశాలలో శిక్షణపొందుతారు. మిగతా ఎనిమిది మంది ఆఫీసర్లు న్యూఢిల్లీలోని జాతీయ రక్షణ కళాశాలలో శిక్షణ పొందుతారు.

ఖరగ్‌పూర్ వాల్టేరు మధ్య రైళ్ళ సరాసరి రాకపోకలు ప్రారంభం

కలకత్తా ఆగస్టు 11 (పిటిఐ)

కటక్ రైల్వే స్టేషన్‌లో విద్యార్థుల ప్రదర్శనల కారణంగా అగ్నేయరైల్వేలోని ఖరగ్‌పూర్-వాల్టేరుల మధ్య రైళ్ళ రాకపోకలకు బుధవారం నుండి కలిగిన అంతరాయం నేడు తొలగి ఈ రోజు ఉదయం నుండి రైళ్ళ సరాసరి రాకపోకలు ప్రారంభమైనాయి.

విశాఖలో రెస్టారెంట్ల రేట్లు పెంచినందుకు విద్యార్థుల నిరసన

హైదరాబాద్, ఆగస్టు 11 (పి. టి. ఐ.)

విశాఖ పట్నంలోని రెస్టారెంట్లలో తినుబండారాల రేట్లు పెంచినందుకు నిరసన ప్రకటిస్తూ విశాఖ ఎ. వి. యు. కాలేజీలోని సుమారు 1200 మంది విద్యార్థులు నిన్న ప్రదర్శనలు జరిపారు. విశాఖపట్నంలోని పరిస్థితులన్నను నిన్న మూగిపేసినట్టు నేడు ఇక్కడి అధికారి వార్త అందించింది.

ఎ. వి. యు. కాలేజి విద్యార్థులు రెస్టారెంట్లలో ధరల పెరుగుదలపట్ల నిరసన తెలుపుతూ కలెక్టరీ ఆఫీసు వరకు ఊరేగింపు జరిపారు. వారు కలెక్టరును కలుసుకొని ఈ విషయంలో జోక్యం కల్పించుకోవలసిందని ఆయనను కోరినట్టు వార్త తెలిపింది.

సికిందరాబాద్‌లో సూపర్ బజారు కై భవన నిర్మాణం

(ఆంధ్రభూమి ప్రతినిధి)
హైదరాబాద్, ఆగస్టు 11

సికిందరాబాద్‌లో సర్పాటు చేయాలని ప్రతిపాదించిన సూపర్ బజార్ కు, సికిందరాబాద్ కోర్టుల ఆవరణలో గల ఖాళీ స్థలంలో భవనాల నిర్మాణానికి గల ఆటంకాలాలను ప్రభుత్వం పరిశీలిస్తున్నది.

భవన నిర్మాణం పూర్తయ్యే వరకు మారేడ్‌పల్లిలో ఇదివరకు కార్పొరేషన్ కార్యాలయం ఉండే భవనంలో సూపర్ బజార్ ఏర్పాటు చేయాలని ప్రభుత్వం యోచిస్తున్నది. సహకార సంఘాల జాయింట్ రిజిస్ట్రార్ (శ్రీ) అలీఅన్సార్ నేడిక్కడ విషయం చెప్పారు.

విశాఖపట్నం లో సూపర్ బజార్ ఏర్పాట్లకు తుదిరూపు ఇస్తున్నామని విశాఖ సూపర్ బజార్ కు యీనెల 16వ తేదీన ప్రారంభోత్సవం చేస్తారని ఆయన చెప్పారు. విజయవాడలోసూపర్ బజార్ ఏర్పాటు ప్రతిపాదనలకు తుదిరూపం ఇచ్చినట్టు కూడా ఆయన చెప్పారు.

రక్షణశాఖ సిబ్బంది అభ్యర్థనపై చర్చలు

మంత్రి స్వరణ్ సింగ్ హామీ

న్యూఢిల్లీ, ఆగస్టు 11 (పి.టి.ఐ)

రక్షణ మంత్రి నివాస భవనం వద్ద నిన్న పగలు నిరాహార దీక్ష ప్రారంభించిన రక్షణ శాఖ సిబ్బంది సమాఖ్య ప్రతినిధులు గత రాత్రి పొద్దుపోయిన తరువాత తమ ఉద్యమాన్ని విరమించారు.

సిబ్బంది సమస్యలను చర్చల ద్వారా పరిష్కరించడానికి కృషి చేసేయత్నాలాంగాన్ని తిరిగి ప్రారంభించే విషయంపై సమాఖ్య ప్రతినిధులతో సంప్రతించగలమని రక్షణ మంత్రి (శ్రీ) స్వరణ్ సింగ్ హామీ ఇచ్చిన దృష్ట్యా అదీక్ష విరమించినట్టు సమాఖ్య అధ్యక్షుడు (శ్రీ) ఎస్. యు. పెరుమాళ్ తెలిపారు. (శ్రీ) పెరుమాళ్ కూడా ఆ నిరాహార దీక్షలో పాల్గొన్నారు.

జకార్తాలో పలువురు ప్రముఖుల అరెస్టు

సుహార్తో ప్రభుత్వాన్ని కులదోయడానికి యత్నించినట్టు ఆరోపణ

జకార్తా, ఆగస్టు 11 (రాయిటర్)

ఇండొనీషియాలో తిరిగి సుకర్నో సు అధికారంలోకి తీసుకురావడానికి గత నెల జరిగిన కుట్రతో సంబంధం ఉన్నదనే ఆరోపణపై ఒక న్యాయవాదిని, ఆర్థిక శాస్త్రవేత్తను, సైన్యంలోని కర్నల్‌నూ అరెస్టుచేసినట్టు జకార్తాలో నిన్న ప్రకటించారు.

సుహార్తో ప్రభుత్వాన్ని కులదోయడానికై వారు ముగ్గురు ఉన్నత సైనిక కాథికారుల సహాయంతోనారని జకార్తా సైనిక దళాధిపతి తెలిపారు.

పలువురు అధికార,అనధికార ప్రముఖులను అరెస్టు కానీ అర్తరధి కానీ చేసినట్టు తెలుస్తున్నది.

నేడే చూడండి! నేడే చూడండి!!

యస్.వి.యస్.ఫిలిమ్స్
నిండుమనసులు
నిర్మాత.యం.జగన్నాథరావు దర్శకత్వం.యస్.డి.లాల్
ఆంధ్ర,తెలంగాణ పంపిణీదార్లు: వీరాంధ్ర టాకీస్, నేడే విడుదల చేయబడుతున్న చిత్రం
ఒకే వర్యాయం
కమల్, రీగల్ హైదరాబాద్ — సటరాజ్ సికింద్రాబాద్
నేడు,రేపు 4 ఆటలు: 11_00, 2_30, 6_00, 9_30
అన్ని థియేటర్లలోను ఆటల సమయములలోనే
అడ్వాన్స్ బుకింగ్ కలదు.
మరియు
రామా వరంగల్ — అశోక్ నిజామాబాద్ — సుందర్ ఖమ్మంమెట్
—డిపా తిలక్

క్విలన్ హైస్కూలు విద్యార్థులపై లాఠీచార్జి: ముగ్గురికి గాయాలు

క్విలన్, ఆగస్టు 11 (పిటిఐ)

క్విలన్ రైల్వేస్టేషన్ ఆవరణలో నేడు గుమిగూడిన హైస్కూలు విద్యార్థులు తుంటరులు పోలీసుల మీద రైల్వే పోలీసు స్టేషన్ పైన రాళ్ళరువ్వగా పోలీసులు పలుసార్లు లాఠీచార్జి జరిపి వారిని స్టేషనుకు వెళ్ళకొట్టారు అంతకు ముందు విద్యార్థులు రైల్వే ఆవరణలో నిరసనలు అస్తికి సిద్ధం కలిగిస్తుండగా పోలీసులు గమనించి వారిని బయటకు తరిమారు.

పోలీసులుజరిపిన లాఠీచార్జివలితంగా ముగ్గురు విద్యార్థులు గాయపడ్డారు. వారిని చికిత్సనిమిత్తం ఆస్పత్రిలో చేర్చారని పేర్కొంటూ ఎస్. ఎస్. కాలేజి యూనిట్ కార్యాచరణ సమితి ఒక కరపత్రం విడుదల చేసింది.

నవాబుపేట హైస్కూలు విద్యార్థిసంఘ ఎన్నికలు

నవాబుపేట, ఆగస్టు 11

నిజామాబాద్ తాలూకాలోని నవాబుపేట ఉన్నత పాఠశాల విద్యార్థి సంఘ ఎన్నికలు ఈనెల 7వ తేదీ ప్రధానోపాధ్యాయుని అధ్యక్షతన జరిగినవి. ఈక్రింద పేర్కొన్నవారు సూచన సంవత్సరానికి కార్యవర్గానికి ఎన్నికైనారు.

అధ్యక్షుడు: (శ్రీ) సి. హెచ్. నర్సిహారెడ్డి. కార్యదర్శి: బి. మనోహర్, ఆటల కార్యదర్శి: డి. వి. ప్రభాకర్ రెడ్డి, సాంస్కృతిక కార్యదర్శి: యం. అప్పన్న, విహారయాత్ర కార్యదర్శి: బి. గోపాలరెడ్డి.

తీవ్రవాద కమ్యూనిస్టు జంగల్ సంథాల్ అరెస్టు

కలకత్తా, ఆగస్టు 11 (పి.టి.ఐ)

నక్సల్‌బారీ ప్రాంతంలో నిన్న ఉదయం తీవ్రవాదుల అగ్రనాయకుడు జంగల్ సంథాల్‌ను అరెస్టుచేసినట్టునిన్న మధ్యాహ్నం ఇక్కడి పశ్చిమబెంగాల్ ప్రభుత్వ కార్యాలయానికి వార్త అందింది. తీవ్రవాదుల మరో నాయకుడు బి. విశ్వకర్మనుకూడ నిర్బంధించినట్టు వార్త తెలిసింది. కలోలిత ప్రాంతంలో కత్తుపాకులను పోలీసులు వశపరచుకొన్నట్టు వార్తలో పేర్కొనబడినది.

తీవ్రవాదుల అగ్రనాయకత్రయంలో మిగతా ఇద్దరు నాయగులు. కనూ సన్యాల్, ఖోకన్ ముజుందార్ పట్టుబడవలసి ఉన్నది. పోలీసులు వశపరచుకొన్న ఐదు తుపాకులలో నాలుగు తుపాకులు తూటాలతో నిండి ఉన్నవి.

నక్సల్‌బారీలోని అజామ్‌పాడ్ టీవర్గన్ ప్రాంతంలోపోలీసులుబుధవారం రాత్రి దాడి జరిపి పైదు తుపాకులను వశపరచుకొని 24 మందిని అరెస్టు చేశారు. తీవ్రవాదుల అగ్రనాయకులలో యింకా పదుగురు పరారీలో ఉన్నారు.

చేవరకొండ ప్రాథమిక ఉపాధ్యాయ 'సంఘ' సమావేశం

దేవరకొండ, ఆగస్టు 11

ప్రాథమిక ఉపాధ్యాయ ఫెడరేషను దేవరకొండ సమితిశాఖ "సర్వసభ్య" సమావేశము (శ్రీ) బి. రాజారత్నము అధ్యక్షతన ఇటీవల ఇక్కడ జరిగింది. ఈ సమావేశంలో ఈ క్రింది తీర్మానాలు ఏకగ్రీవముగా ఆమోదించారు.

పే కమిషన్ తన సిఫారసులలో మిడిల్ స్కూలు టీచర్లకు పట్టభద్రులకు అన్యాయము చేయలేదని ఒక తీర్మానంలో నిమ్నపరిచారు. కొఠారి కమీషను సిఫార్సులు 1-4-1966 నుంచి తర్వాత అమలుపరిచి డి. ఎ.లో యథాక్రమముగా బదులుకు కేంద్ర ప్రభుత్వము మాదిరి నూరుపాళ్ళు సహాయము చేయవలెనని ఒకతీర్మానంలో విజ్ఞప్తి చేశారు.

ఆరవ్వ సంవత్సరాలు గాక ఇతర సంవత్సరాలపై ఉన్న ఉపాధ్యాయులకు, పెంపు పేరు మీద ఇవ్వాలని ఆదేశిస్తూ ఆంధ్రప్రదేశ్ జి. ఓ. నెం. 597ను పునరుద్ధరించవలెనని మరొక తీర్మానములో కోరారు.

ఉపాధ్యాయుల ప్రాథమిక పెంపును అవి పెరిగినట్లుగా, కొఠారి కమీషను సిఫారసులను అమలు జరిపినట్లుగా గౌరవ వేతనం పొందుతున్న విద్యార్థులకు మాత్రమే కాక ఇతర ఉపాధ్యాయులకు కూడా అమలు పరచాలని తీర్మానము ఆమోదించారు.

(శ్రీ) [illegible] అధ్యక్షతన సమావేశము ముగిసింది.

హాథీ ప్రకటన

(1వ పేజీ తరువాయి)

పల్లె వేసని ఆయన (శ్రీ) నిరేన్ ఘోష్‌కు సమాధానమిస్తూ అన్నారు.

వేతనాల స్తంభనకోసం ప్రభుత్వం వేజ్ బోర్డులను ఉపయోగించుకొంటున్నదని (శ్రీ) పి. కె. కుమారన్ చేసిన విమర్శ మంత్రి ఖండించారు.

జర్నలిస్టుల వేజ్ బోర్డు సిఫార్సు కాపన బద్ధంగా, జర్నలిస్టేతర పత్రికా సిబ్బంది వేజ్ బోర్డు సిఫారసులు కేవలం సూచనలు మాత్రంగానే ఉండడంవల్ల ఈసిఫార్సులను అమలు పరచడంలో చట్ట సంబంధమైన ఇబ్బందులేమైనా ఉన్నాయా అని (శ్రీ) పి.డి. నంబీశ్నాన్ అడిగారు.

ఉద్యోగులు, యజమానులు కూర్చొని పక్షగీవ సిఫారసులు చేయగల సన్నాహాలతో వేజ్ బోర్డులనుసంధించడం జరిగిందని, ఇప్పుడు సిఫారసులను ఎట్లా చట్టబద్ధం చేయాలనే విషయం ప్రభుత్వం ఆలోచిస్తున్నదని మంత్రి అన్నారు.

కార్మిక పరిపాలనా స్థాయీ సంఘ సమావేశంలో ఈ విషయం ఆలోచించగలమనిహామీ మంత్రి తెలిపారు.

నేపా సూపర్‌ప్రింట్ మిల్లుకురాష్ట్రపతి అవార్డు

భాలేజ్వా, ఆగస్టు 11 (పి.టి.ఐ)

1965-66లో ప్రభుత్వరంగ సంస్థలలోకెల్లా అత్యధిక క్రమబద్ధంగా అభివృద్ధి సాధించిన మిల్లుగాను నేపాసూపర్‌ప్రింట్ మిల్లుకు "రాష్ట్రపతి అవార్డు" నిస్తారు.

నేపా మిల్లుకు తొలిఅవార్డు అభించడం ఇది రెండవసారి.

ఎన్నికల ప్రధాన అధికారిగా శ్రీసేన్

న్యూఢిల్లీ, ఆగస్టు 10 (పి.టి.ఐ)

ఎన్నికల ప్రధాన అధికారి (శ్రీ) కె. వి. కె. సుందరం వచ్చేనెల 30వ తేదీన విరమణ చేస్తారు. అయనస్థానానికి ఎన్నికల ప్రధాన అధికారిగా నియమితులైన (శ్రీ) సేన్ వర్మ ఆదేరోజున పదవీ బాధ్యతలను స్వీకరిస్తారని తెలుస్తున్నది.

(శ్రీ) సేన్ వర్మ న్యాయ మంత్రిత్వ శాఖకార్యదర్శిగా ఉన్నారు. కేరళ రాష్ట్రరిహాబిలిటేషన్ కార్యదర్శి పి. ఎ. జాకోబ్ ఎన్నికలకమిషనర్‌గా నియమితులైనారు. జాకోబ్ లోగడ కేరళలో ఎన్నికల అధికారిగా పని చేశారు.

యెండ పాఠశాలలో ఏడవ తరగతికి ప్రారంభోత్సవం

ఉట్నూరు, ఆగస్టు 11

ఆదిలాబాద్ జిల్లా కాలుంబా యెండ గ్రామంలో స్థానిక పాఠశాలలో ఏడవ తరగతి ఉట్నూరు పంచాయతి సమితి అధ్యక్షులు (శ్రీ) అర్జుం లింగం ఈ నెల 7వ తేదీన ప్రారంభోత్సవం చేసారు.

ఈ సందర్భంలో ఎగువ సభలో బాగాపూర్ సర్పంచ్ (శ్రీ) అంబాజీ, ఆలుగాకా కాంగ్రెసు అధ్యక్షుడు (శ్రీ) పాటిల్, విద్యాశాఖ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ (శ్రీ) ఇంద్రసేనమ్, ఉపాధ్యాయ అధికారి (శ్రీ) డి. వి. గోపాలరావు ప్రభృతులు ప్రసంగించారు.

తప్పకచూడండి!

విక్రమ్ ప్రొడక్షన్స్ వారి
వసంతసేన
ఈస్ట్‌మన్‌కలర్
నిర్మాత-దర్శకుడు బి.యస్.రంగా
సంగీతం యస్.రాజేశ్వరరావు
నవయుగ
బసంత్ హైదరాబాద్ — అలంకార్ సికింద్రాబాద్ — శ్రీ దుర్గాకళామందిర్ వరంగల్
నేడు, రేపు 4 ఆటలు: 11_00, 2_30, 6_00, 9_30 ఆటల సమయాల్లో అడ్వాన్స్ బుకింగ్
నేడే ఉదయం ఆటతో ప్రారంభం విక్టర్ ప్యాలస్ (నిజామాబాద్)

9 వ సంయుక్త వారం:
శ్రీ ప్రొడక్షన్స్ సమర్పించు



మంచుపల్లకి కథ
ప్రభాత్ హైదరాబాద్ — సాగర్ హైదరాబాద్ — రాజేశ్వర్ సికింద్రాబాద్
రోజూ 3 ఆటలు 2_00, 6_00, 9_30
రమేష్ నిజామాబాద్ — లక్ష్మి వరంగల్

9 వ సంయుక్త వారం:
గారి ప్రొడక్షన్స్
దేవుని గెలిచిన మానవుడు

దీపక్ - హైదరాబాద్
రోజూ 3 ఆటలు. 2-30, 6-00, 9-30

18 సంయుక్త వారం

నేడే చూడండి
భామావిజయం
రహత్ - నిజామాబాద్
అప్సర - వరంగల్
రోజూ 3 ఆటలు
2_30, 6_00, 9_30

Printed by K. R. Pattabhiram B.A. for the Proprietors of the Deccan Chronicle Press 16 Sarojini Devi Road Secunderabad Managing Editor & Publisher: K. R. Nandagopal L.M.E.E. Editor: Gora Shastri